




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 సంచిక : 331 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 5 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :331 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 5 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ

- ఆదాయం కాదు, ఆరోగ్యమే ముఖ్యం: ఏపీ కొత్త బార్ పాలసీపై సీఎం చంద్రబాబు
- ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యానికే ప్రాధాన్యం
- పేదల కుటుంబాలు నష్టపోకుండా చూడాలన్న సీఎం
- గీత కార్మికులకు బార్లలో 10 శాతం రిజర్వేషన్
- లాటరీ పద్ధతి ద్వారా బార్ లైసెన్సుల కేటాయింపు
- సెప్టెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా నాటుసారా నిర్మూలన లక్ష్యం



**పెన్ పవర్ డెస్క్:**మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైున అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒళ్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు.

సోమవారం నాడు సీఎం చంద్రబాబు సచివాలయంలో అబ్కారీ శాఖపై సమీక్ష చేపట్టారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్దతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ. 35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ. 55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ. 75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే ప్రతిపాదన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ. 700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో... అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు.

పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల ఇక్కడి వాళ్లు పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

## ఆదోని హైస్కూల్లో ‘నో అడ్మిషన్’ బోర్డు చూసి చాలా ఆనందించాను

- ఆదోని ప్రభుత్వ స్కూల్లో ‘నో అడ్మిషన్ల’ బోర్డు ఏర్పాటు
- ఈ ఏడాది 400 మందికి పైగా కొత్తగా చేరిక
- మొత్తం 1,725కి చేరిన విద్యార్థుల సంఖ్య
- స్కూల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన మంత్రి నారా లోకేశ్
- ప్రభుత్వ విద్యపై పెరిగిన నమ్మకానికి ఇదే నిదర్శనమన్న మంత్రి
- ప్రతి స్కూల్లోనూ ఇదే పరిస్థితి రావాలని ఆకాంక్ష



**పెన్ పవర్ డెస్క్:** ప్రభుత్వ పాఠశాలలు అంటే ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి నుంచి, ఇప్పుడు సీట్లు దొరకని స్థాయికి చేరుతున్నాయి. దీనికి నిదర్శనంగా నిలుస్తోంది ఆదోనిలోని మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్. ఈ పాఠశాలలో ప్రవేశాలు పూర్తవడంతో ఏకంగా ‘నో అడ్మిషన్’ అంటూ బోర్డు పెట్టడం పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, ఆదోని నెహ్రూ మెమోరియల్ హైస్కూల్లో ఈ విద్యా సంవత్సరంలో రికార్డు స్థాయిలో విద్యార్థులు చేరారు. ఇప్పటికే పాఠశాల సామర్థ్యం మేరకు 1,725 మంది విద్యార్థులు ఉండగా, ఈ ఒక్క ఏడాదే అన్ని తరగతుల్లో కలిపి 400 మందికి పైగా కొత్త విద్యార్థులు చేరారు. దీంతో ఇకపై కొత్త అడ్మిషన్లు తీసుకునే అవకాశం లేకపోవడంతో పాఠశాల యాజమాన్యం ‘నో అడ్మిషన్’ బోర్డును ప్రదర్శించింది.

ఈ విషయంపై స్పందించిన మంత్రి నారా లోకేశ్, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి ఆదోని పాఠశాలే ఒక చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు. “నో అడ్మిషన్ బోర్డు చూసి చాలా ఆనందించాను. అడ్మిషన్లు ముగిశాయని చెబుతున్నా, ‘మా ఒక్క పిల్లాడినైనా చేర్చుకోండి సార్’ అని తల్లిదండ్రులు

వివరాలు 2లో..

## విద్య ఒక్కటే సనాతన బానిసత్వాన్ని అంతం చేస్తుంది..

### కమలహాసన్ సంచలన వ్యాఖ్యలు

- నటుడు సూర్య విద్యా సంస్థ అగరం ఫౌండేషన్ కార్యక్రమంలో కమల్ వ్యాఖ్యలు
- విద్య లేకుండా గెలవడం సాధ్యంకాదన్న నటుడు
- విద్యార్థుల వైద్య విద్య కలలను ‘నీట్’ నాశనం చేసిందని ఆరోపణ



**పెన్ పవర్ డెస్క్:**సనాతన బానిసత్వాన్ని అంతం చేయగల ఏకైక ఆయుధం విద్యేనని ప్రముఖ సినీ నటుడు, రాజ కీయ నాయకుడు కమల హాసన్ పేర్కొన్నారు. సినీ నటుడు సూర్య విద్యా స్వచ్ఛంద సంస్థ అగరం ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

## కాళేశ్వరం ప్రాజెక్టుపై అప్పులు...

### తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచన

- కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తే అప్పులపై వడ్డీని తగ్గించే అంశం పరిశీలిస్తామని హామీ
- ప్రాజెక్టు రుణాల పునర్వ్యవస్థీకరణ కోసం తెలంగాణ నుంచి వినతులు వచ్చాయన్న కేంద్రం
- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం



**పెన్ పవర్ డెస్క్:**కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసిన తర్వాత అప్పులపై వడ్డీని తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రుణాల చెల్లింపు, రీషెడ్యూల్ మార్పులు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర

వివరాలు 2లో..

## ఇవేం మాటలు?... రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- చైనాతో సరిహద్దులో భారత సైన్యం సరిగా పోరాడలేదన్న రాహుల్
- పరువు నష్టం కేసు దాఖలు చేసిన బీజేపీ నేత
- ఈ కేసుపై స్టే ఇచ్చిన అత్యున్నత న్యాయస్థానం
- ఆచితూచి వ్యాఖ్యలు చేయాలంటూ రాహుల్ కు హితవు



**పెన్ పవర్ డెస్క్:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత సైన్యం గురించి చేసిన వ్యాఖ్యలపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. “దేశభక్తి ఉన్న ఏ భారతీయుడూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడు” అని కోర్టు అభిప్రాయపడింది. అయితే, ఈ వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి తాత్కాలిక ఊరట లభించింది. ఇటీవల ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, “మన భారత ఆర్మీ చైనా సరిహద్దులో సరైన విధంగా పోరా డలేదు” అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నాయకుడు ఒకరు రాహుల్ గాంధీపై పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టింది. అయినప్పటికీ, కోర్టు ఈ కేసుపై స్టే జారీ చేసింది. రాహుల్ గాంధీ తరపున వాదించిన న్యాయవాది, ఆయన వ్యాఖ్యలను వక్రీకరించారని, సైన్యాన్ని అవమానించే

వివరాలు 2లో..

## పార్లమెంటు భవనంలోకి నిజమైన ఆవును తీసుకెళ్లాలి



- ప్రభుత్వం ఆలస్యం చేస్తే పార్లమెంటుకు గోవులను తరలిస్తామని హెచ్చరిక
- గోవును ‘రాష్ట్రమాత’గా ప్రకటించి, గోవధను పూర్తిగా నిషేధించాలని విజ్ఞప్తి
- గో సంరక్షణకు మద్దతిచ్చే అభ్యర్థులకే ఓటు వేయాలని ప్రజలకు పిలుపు
- ప్రతి నియోజకవర్గంలో ‘రామధామ్’ పేరుతో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచన

వివరాలు 2లో..

## రాష్ట్రపతితో ప్రధాని, హోంమంత్రి వరుస భేటీలు.. జమ్ము కశ్మీర్ కోసమా?

- రాష్ట్రపతితో గంటల వ్యవధిలో భేటీ అయిన ప్రధాని, హోంమంత్రి
- జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసమంటూ ప్రచారం
- ఆర్టికల్ 370ను రద్దు చేసి ఆరేళ్లు

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా వరుసగా సమావేశ మయ్యారు. ఆదివారం గంటల వ్యవది. లోనే వీరు రాష్ట్రపతితో భేటీ అయ్యారు. ఈ వరుస సమావేశాలపై అధికారిక

వివరాలు 2లో..




## ప్రతి భారతీయుడి ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం సమాధానం అదే

- తిరస్కరించు, దృష్టి మరల్చు, అబద్ధం చెప్పు, సమర్థించు అనే విధానం అనుసరిస్తోందని ఎద్దేవా
- మన సైనికులు దేశం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను త్యాగం చేశారన్న రమేశ్
- చైనా మన భూభాగంలోకి చొరబడలేదని ప్రధాని క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపణ

**పెన్ పవర్ డెస్క్:** దేశభక్తి కలిగిన ప్రతి భారతీయుడు అనేక ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ, సమాధానాలు ఇవ్వడానికి బదులు, మోదీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా ‘తిరస్కరించు, దృష్టి మరల్చు, అబద్ధం చెప్పు, సమర్థించు’ అనే విధానాన్ని అనుసరిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ విమర్శించారు. 2020లో గాల్వాన్ లోయలో మన సైనికులు దేశం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. కానీ ఆ తర్వాత మాట్లాడిన ప్రధానమంత్రి,

వివరాలు 2లో..



## రేవంత్ ప్రభుత్వం బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలనుకుంటోంది

### నిరాహారదీక్ష సందర్భంగా కవిత




- బీసీ రిజర్వేషన్ల కోసం నిరాహారదీక్షను ప్రారంభించిన కవిత
- ముస్లింలను మినహాయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్
- ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలన్న కవిత

వివరాలు 2లో..

## కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం

- చిత్తూరు జిల్లాలో తొలి ఆపరేషన్ కుంకీ విజయవంతం
- పంటలను నాశనం చేస్తున్న ఏనుగులను తరిమికొట్టిన కుంకీలు
- సరిహద్దు రైతులకు ఇది పెద్ద భరోసా అన్న పవన్ కల్యాణ్
- ఆపరేషన్ విజయవంతం చేసిన అటవీ సిబ్బందికి అభినందనలు
- కుంకీలను ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి కృతజ్ఞతలు
- తదుపరి ఆపరేషన్ పుంగనూరులో చేపట్టేందుకు ఏర్పాట్లు



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### ఊపు కనిపిస్తుంది కానీ.. గ్రౌండ్ లెవెల్ లో లేనట్లుందిగా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ జిల్లా పర్యటనల్లో ఊపు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వైసీపీ గత ఐదేళ్ల పాలనపై మాత్రం ప్రజల మనసుల నుంచి తొలగిపోలేదు. జిల్లా పర్యటనలు సక్సెస్ అయినంత మాత్రాన సరిపోదు. గ్రౌండ్ లెవెల్ లో ఓటు బ్యాంకును పెంచుకునే ప్రయత్నం చేయాల్సి ఉంటుంది. కానీ జగన్ ఆ పని చేయకుండా తాను జిల్లాల్లో పర్యటిస్తూ కేవలం క్యాడర్, లీడర్ కు దగ్గరవుతున్నారు తప్పించి గత ఎన్నికల సమయంలో దూరమయిన వర్గాలను దగ్గరకు చేసుకునే ప్రయత్నం మాత్రం చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం పర్యటనలతోనే పార్టీకి హైప్ తెచ్చే ప్రయత్నం కొంత వరకూ సక్సెస్ అవుతుందేమో కాని, గెలిచేటంత లేదని మాత్రం వైసీపీ నేతలే చెబుతున్నారు.

**జగన్ జిల్లాల పర్యటనలు...**

జగన్ జిల్లాల పర్యటనలు కూడా అధికార పక్షానికి విమర్శలు చేయడానికి ఊతమిచ్చే విధంగానే మారుతున్నాయి. పరామర్శల పేరుతో జగన్ జైలు యాత్రలు చేస్తున్నారు తప్పించి ప్రజలకు ఉపయోగపడే పర్యటనలు చేయడం లేదని పార్టీ నేతలే అంటున్నారు. ఇప్పటి వరకూ కేసులు నమోదయి జైల్లలో ఉన్న నేతలను, జిల్లాల్లో పార్టీ ముఖ్య నేతల పరామర్శలకే పరిమితమవుతున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై జగన్ క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను పార్టీ నేతలకు, కార్యకర్తలకే వదిలేశారు. తాను మాత్రం ఇప్పటి వరకూ ప్రజా సమస్యలపై ఆందోళనకు మాత్రం దిగలేదన్నవిమర్శలు సొంత పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నాయి. రైతుల సమస్యలపై గుంటూరు, పొదిలి, బంగారు పాళ్యం వెళ్లినప్పటికీ ఎక్కువ యాత్రలు నేతల పరామర్శకేనని అంటున్నారు.

**2019 ఎన్నికలకు ముందు...**

2019 ఎన్నికలకు ముందు జరిగిన విషయాలను ఈ సందర్భంగా నేతలు గుర్తు చేస్తున్నారు. గతంలో జగన్ వివిధ అంశాలపై నిరాహార దీక్షలతో పాటు ధర్నాలుకూడా చేశారని, కానీ ఇప్పుడు ఆందోళన విషయంలో మాత్రం పాలు పంచుకోకుండా నేతలకే అప్పజెప్పడంపై కొందరు నేతలు కూడా అభ్యంతరం తెలుపుతున్నారు. ఆ దీక్షలు.. ధర్నాలు జగన్ ను లీడర్ గా చేశాయి. కానీ ఇప్పుడు మాత్రం పరామర్శలకు, ఓదార్పు యాత్రలకు మాత్రమే పరిమితమవుతున్నారని, గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలపై అధికార పార్టీ దూకుడు పెంచుతుంటే జగన్ మాత్రం నిదానంగా వ్యవహరించడం మాత్రం క్యాడర్ ను కూడా ఒకింత అయోమయంలోకి నెడుతుంది. ఇప్పటికైనా జగన్ ప్రజా సమస్యలపై నేరుగా పోరాటం చేస్తే గెలుపునకు దగ్గరవుతామన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# పార్లమెంటు భవనంలోకి నిజమైన ఆవును తీసుకెళ్లాలి

కొత్త పార్లమెంటు భవనంలోకి సజీవమైన గోవును తీసుకెళ్లి, దాని ఆశీస్సులు పొందాలని శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద డిమాండ్ చేశారు. నాడు పార్లమెంటులోకి ప్రవేశించేటప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో పట్టుకున్న రాజదండం (సెంగోల్)పై ఆవు ప్రతిమ ఉన్నప్పుడు, నిజమైన ఆవును ఎందుకు లోపలికి తీసుకెళ్లకూడదని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే, దేశవ్యాప్తంగా గోవులను సేకరించి పార్లమెంటుకు తరలిస్తామని ఆయన హెచ్చరించారు.
ఢిల్లీలో విలేకరులతో మాట్లాడిన ఆయన, గోవుకు సంబంధించిన పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. గోవును 'రాష్ట్రమాత'గా ప్రకటించాలన్న డిమాండ్‌కు తమ ధర్మ సంసద్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. భారతదేశంలో గోవధను పూర్తిగా నిషేధించాలని, ప్రస్తుత పాలకులు ఈ విషయంలో తమను సంతృప్తిపరచలేదని ఆయన వ్యాఖ్యానించారు. "పాలు ఇచ్చే ఆవులను వధిస్తుంటే అమృత కాల ఉత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉంది" అని ఆయన అన్నారు.
గో సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఒక ఉద్యమం చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 గోవులతో 'రామధామ్' పేరుతో ఆశ్రయ కేంద్రాలు నిర్మించాలని ప్రతిపాదించారు. గోవుల సంరక్షణ చేపట్టే వారికి ఆర్థిక ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు. ఉదాహరణకు, 100 ఆవులను సంరక్షించే వ్యక్తికి నెలకు రూ. 2 లక్షలు ఇవ్వాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గో సంరక్షణకు, సంబంధిత చట్టాలకు మద్దతిచ్చే అభ్యర్థులను మాత్రమే ప్రజలు ఎన్నుకోవాలని శంకరాచార్య కోరారు. అదేవిధంగా, మహారాష్ట్ర ప్రభుత్వం గోవును గౌరవించేందుకు ఒక ప్రత్యేక ప్రోటోకాల్‌ను రూపొందించాలని, దానిని ఉల్లంఘించిన వారికి కఠిన జరిమానాలు విధించాలని డిమాండ్ చేశారు.

# రేవంత్ ప్రభుత్వం బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలనుకుంటోంది

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తాజాగా మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణలో సగ భాగం బీసీలు ఉన్నారని... వాళ్లకు రాజకీయంగా సగ భాగం దక్కాలనే సంకల్పంతో తాము దీక్ష చేపట్టామని చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పినట్టు బీసీలకు న్యాయం చేయాలని కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటపడుతున్నామని... కానీ ఎలాంటి ప్రయోజనం కనిపించడం లేదని అన్నారు.
స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసిన కవిత... రేవంత్ ప్రభుత్వం బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలని చూస్తోందని దుయ్యబట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ధర్నాచౌక్ వద్ద కవిత 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దీక్షకు ముందు బీఆర్ అంబేద్కర్, పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... బీసీ బిల్లుపై బీజేపీ లేవనెత్తిన అనుమానాలను సీఎం రేవంత్ నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇవ్వాలని అన్నారు. ముస్లింలను మినహాయించి కేవలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని
డిమాండ్ చేశారు. కానీ బీజేపీ మీద నెపం నెట్టి రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని విమర్శించారు.
ముస్లింలను మినహాయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని సీఎం చెబితే... అప్పుడు బీజేపీ ఎందుకు ఒప్పుకోదో తామూ చూస్తామని అన్నారు. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో ప్రత్యేకంగా బిల్లు పెట్టాలని కోరారు. రేవంత్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ దిశగా కృషి చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదానికి పంపి, తెలంగాణ ప్రభుత్వం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు.

# కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం

ఆంధ్రప్రదేశ్‌లో ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న ఏనుగుల సమస్యకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలో తొలిసారిగా చేపట్టిన 'ఆపరేషన్ కుంకీ' విజయవంతమైందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం మొగిలి ప్రాంతంలో పంటలను ధ్వంసం చేస్తున్న అడవి ఏనుగుల గుంపును.. శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు విజయవంతంగా అడవిలోకి తరిమికొట్టాయని వెల్లడించారు. ఈ ఆపరేషన్ సఫలం కావడంతో సరిహద్దు ప్రాంతాల రైతులకు భరోసా లభించినట్లయిందని పేర్కొన్నారు. "గత 15 రోజులుగా మొగిలి ప్రాంతంలోని మామిడి తోటలపై అడవి ఏనుగుల గుంపు దాడులు చేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తోంది. ఈ సమాచారంతో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు 'ఆపరేషన్ కుంకీ'కి శ్రీకారం చుట్టారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఈ ఆపరేషన్‌ను కొనసాగించారు. ఇందులో భాగంగా కర్ణాటక నుంచి ప్రత్యేకంగా తెప్పించిన కృష్ణ, జయంత్, వినాయక అనే మూడు కుంకీ ఏనుగులను రంగంలోకి దించారు. ఈ కుంకీలు అడవి ఏనుగుల గుంపును ధైర్యంగా ఎదుర్కొని, తిరిగి అటవీ ప్రాంతంలోకి వెళ్లేలా దారి మళ్లించాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా 'కృష్ణ' అనే కుంకీ చాలా చురుగ్గా వ్యవహరించి ఆపరేషన్ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు.
మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చింది. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు
ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుంది అనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే అడిగిన వెంటనే కుంకీ ఏనుగులు రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గారికి, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే గారికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు" అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# విద్య ఒక్కటే సనాతన బానిసత్వాన్ని అంతం చేస్తుంది..

- మొదటి పేజీ తరువాయి

ప్రజలు వేరే ఏ ఆయుధాన్ని చేతిలోకి తీసుకోకుండా కేవలం విద్యను మాత్రమే గట్టిగా పట్టుకోవాలని కమల్ సూచించారు. "విద్య లేకుండా మనం గెలవలేం. ఎందుకంటే బహుసంఖ్యాక మూరు?లు (మూదర్గల్) మిమ్మల్ని ఓడించగలరు. అందుకే మనం విద్యను గట్టిగా పట్టుకోవాలి" అని ఆయన అన్నారు. విద్యా వ్యవస్థలు, సామాజిక సాధికారతపై ప్రభుత్వం పెట్టుబడి పెట్టాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

**నీట్‌పై కమల హాసన్ ఆగ్రహం**

2017 నుంచి అమల్లో ఉన్న 'నీట్' విధానాన్ని కమల హాసన్ తీవ్రంగా విమర్శించారు. ఇది ఆర్థికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల విద్యార్థుల వైద్య విద్య కలలను నాశనం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "వచ్చే ఏడాది ఇలాంటి డాక్టర్లను మీరు చూడలేరు. 2017 తర్వాత ఈ పిల్లలు తమ ప్రయత్నాలను కొనసాగించలేకపోతున్నారు. అందుకే మేము నీట్‌ను వ్యతిరేకిస్తున్నాం. ఆ చట్టం ఇలాంటి పిల్లల చదువులను అడ్డుకుంది" అని ఆయన అన్నారు. కేవలం విద్య మాత్రమే ఆ చట్టాన్ని మార్చగల శక్తిని ఇస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

**సినిమా.. సామాజిక సేవపై వ్యాఖ్యలు**

సినిమాలో మంచి నటనకు కిరీటం లభిస్తే, సామాజిక సేవకు ముళ్ల కిరీటం లభిస్తుందని కమల్ అన్నారు. ఆ ముళ్ల కిరీటాన్ని స్వీకరించడానికి బలమైన హృదయం కావాలని, ఎందుకంటే సామాజిక సేవను ఎవరూ మన కోసం చేయరని, మనమే చేయాలని ఆయన పేర్కొన్నారు.

**సీఎంతో కమలహాసన్ సంభాషణ**

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో నిన్న జరిగిన తన సంభాషణను గుర్తు చేసుకుంటూ సామాజిక సేవ చేసే స్వచ్ఛంద సంస్థలు డబ్బు అడగడం లేదని, కేవలం పని చేయడానికి అనుమతి మాత్రమే కోరుతున్నాయని తాను ముఖ్యమంత్రితో చెప్పినట్టు కమల్ తెలిపారు. దీనిపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. ఈ గొప్ప కారణంలో భాగం కావడం తనకు గర్వకారణమని అన్నారు. నాయకత్వం అంటే ఒక స్థానంలో కూర్చుని పాలించడం కాదని, సమాజంలో కనిపించకుండా సేవ చేయడం అని కమల్ పేర్కొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై అప్పులు...

- మొదటి పేజీ తరువాయి

ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని తెలిపారు. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికిల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయని వెల్లడించారు. పీఎఫ్‌సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు వివిధ మార్గాల్లో నిధులు సేకరిస్తాయని, వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే 2024 డిసెంబరుకు ఆర్ఈసీ పొడిగించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యాకే రుణాలపై వడ్డీ రేట్లను నిర్ణయిస్తామని స్పష్టం చేశారు.

## ఆదోని హైస్కూల్లో 'నో అడ్మిషన్' బోర్డు చూసి చాలా ఆనందించాను

- మొదటి పేజీ తరువాయి

బతిమాలుతున్నారని ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ చెప్పడం ప్రభుత్వ విద్యకు దక్కిన గౌరవం" అని లోకేశ్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్‌తో పాటు, ఉపాధ్యాయులు, సిబ్బందికి మంత్రి లోకేశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలోనూ ఇలాంటి బోర్డులు కనిపించాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కలిగించిన ఉపాధ్యాయులే 'ఏపీ మోడల్ ఎడ్యుకేషన్'ను తీర్చిదిద్దే నిజమైన రథసారథులు అని మంత్రి లోకేశ్ కొనియాడారు.

## ఇవేం మాటలు?... రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

ఉద్దేశం రాహుల్ గాంధీకి లేదని కోర్టులో వాదించారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, పరువు నష్టం కేసుపై స్టే ఇచ్చింది. అయితే, రాహుల్ గాంధీ వంటి బాధ్యతాయుత రాజకీయ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని కోర్టు సూచించింది.

## రాష్ట్రపతితో ప్రధాని, హోంమంత్రి వరుస భేటీలు.. జమ్ము కశ్మీర్ కోసమా?

- మొదటి పేజీ తరువాయి

ప్రకటన వెలువడనప్పటికీ, పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసమే ఈ భేటీలు జరిగాయని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఆర్టికల్ 370 రద్దు చేసి ఆరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ సమావేశాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.బ్రిటన్, మాల్దీవుల పర్యటన తర్వాత రాష్ట్రపతిని ప్రధాని నరేంద్ర మోదీ కలవడం ఇదే మొదటిసారి. ఆ తర్వాత కొన్ని గంటలకు రాష్ట్రపతితో అమిత్ షా సమావేశమయ్యారు. హోంమంత్రి ఆ తర్వాత జమ్ము కశ్మీర్ నేతలను కలిశారు. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది.రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. అదే ఆగస్టు 5కు రెండు రోజుల ముందు కీలక భేటీలు జరగడం గమనార్హం. కచ్చితమైన గడువును నిర్దేశించనప్పటికీ, రాష్ట్ర హోదా పునరుద్ధరణకు పలుమార్లు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు.

## ప్రతి భారతీయుడి ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం సమాధానం అదే

- మొదటి పేజీ తరువాయి

చైనా మన భూభాగంలోకి చొరబడలేదంటూ క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపించారు. జవాబుదా రీతనం నుంచి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వం ఎలాంటి పరిస్థితినైనా సృష్టించగలదని జైరామ్ రమేశ్ మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా బహిరంగ మద్దతు ప్రకటించినప్పటికీ మోదీ నుంచి ఎటువంటి స్పందన లేదని ఆరోపించారు. చైనా మన భూభాగాన్ని ఆక్రమించిందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన కొన్ని గంటల తర్వాత జైరామ్ రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## వైఎస్ షర్మిలపై పార్టీ అధిష్ఠానానికి ఎలాంటి ఫిర్యాదు చేయలేదు: కిల్లి కృపారాణి

### పీసీసీ చీఫ్ మార్పుపై అనుమానాలు వద్దన్న కృపారాణి

### షర్మిల వర్కింగ్ స్టైల్ ఆమెదని వ్యాఖ్య

### పీవోకేను భారత్ ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయిందని ప్రశ్న

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ మార్పు అంశం గురించి ఆ పార్టీ నేత, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పీసీసీ చీఫ్ మార్పుపై ఎలాంటి అనుమానాలు వద్దని ఆమె అన్నారు. ప్రస్తుత పీసీసీ చీఫ్ షర్మిలపై పార్టీ అధిష్ఠానానికి ఎలాంటి ఫిర్యాదు చేయలేదని చెప్పారు. అయినా షర్మిల వర్కింగ్ స్టైల్ షర్మిలదేనని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయంతో కేంద్ర ప్రభుత్వం నడుస్తోందని... అయినా, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంపై చంద్రబాబు ఒత్తిడి తీసుకురావడం లేదని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ ను అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని అడిగితే... కేంద్ర ప్రభుత్వం నుంచి సరైన సమాధానం లేదని ఎద్దేవా చేశారు. 2014 నుంచి కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని... పీవోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయిందని ప్రశ్నించారు.
నెహ్రూ, ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని అన్నారు. రాజా హరిసింగ్ సమయంలోనే శ్రీనగర్ కు పాక్ దళాలు వచ్చాయని... అప్పుడు నెహ్రూ సహాయాన్ని హరిసింగ్ కోరారని చెప్పారు. ఐక్యరాజ్యసమితి ఆదేశం మేరకే ఎల్వోసీ ఏర్పాటయిందని తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ కు మద్దతిస్తే... ఆయన సుంకాల పేరుతో భారత్ ను బాదేస్తున్నారని విమర్శించారు.

# అగ్ని బాధితులకు నిత్యవసర వస్తువులను పంపిణీ



అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 4:డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం లోని చింతనాలంక గ్రామంలో రెండు ఇళ్లు ప్రమాదవశాత్తూ పూర్తిగా కాలిపోవడం జరిగింది.ఈ విషాదకర సంఘటన గురించి తెలియగానే పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని, బాధిత కుటుంబాలను వ్యక్తిగతంగా పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, వారు ఎదుర్కొంటున్న కష్టాలను అర్థం చేసుకొని, ప్రభుత్వం వారి వెంట నిలుస్తుందని, అన్ని విధాలా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. వెంటనే బాధితులకు తాత్కాలిక అవసరాల కోసం నిత్యావసర సరుకులు పంపిణీ 22,000/- నగదు రూపంలో ఇవ్వడం జరిగింది.తన సేవా దృక్పథాన్ని మరోసారి నిరూపించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పరంగా వారికి రావాల్సిన సహాయ కార్యక్రమాలను వెంటనే వచ్చేలా చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఆయన వెంట తాసిల్దార్ విద్యాపతి, ఎంపీడీవో జీ.సరోవర్, మాజీ సర్పంచ్ విల్లా రాము, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మద్ద చంటిబాబు, గ్రామ సర్పంచ్ వెంకటరత్నం, కుప్పల రాంబాబు, వెంకట్ నాగభూషణం, మేడిది ప్రసాద్, పోలిశెట్టి రాజేష్, పి .బాలరాజు, సుందరనీడి నాని, కోరపు ఈశ్వర్, కొప్పునాతి శ్రీరామచంద్రమూర్తి, ఉమ్మడి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# బెల్ట్'పై కొరవడిన నిఘా..!

## అర్జీ ఇస్తున్న ఆశ్రమ వాసి



**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 4:**
కూటమి ప్రభుత్వ పాలనలో మద్యం ఏరులై పారుతుంది. రోడ్లపైనే గ్లాసులుగలగలలాడుతున్నాయి, సీతానగరం మండలంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ సమీపంలో విచ్చలవిడిగా బెల్టు షాపుల దుకాణాలలో మద్యం సీసాలు ఏరులై పారుతున్నాయని కస్తూర్బా గాంధీఆశ్రమ వాసి సోమవారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అర్జీ ఇస్తూ గృహాల మధ్యనే%ౌ%బెల్ట్ షాపుల ద్వారా ఇళ్ల మధ్యే బహిరంగంగానే పగలు, రాత్రి అనే తేడా లేకుండా అమ్మకాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు కనీసంగా అటువైపు చూడకపోవడం శోచనీయమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివాస ప్రాంతాలకు అతి చేరువలో బెల్ట్ షాపుల్లో మందుబాబులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తుండగా అటువైపు వెళ్లే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల మందు బాబుల మధ్య వివాదాలు జరుగుతుండగా ఘర్షణ వాతావరణం నెలకొనడంతో స్థానికులు భయ బ్రాంతులకు గురవుతున్నారు,కూటమి ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యాన్ని ఏరులై పారిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్ని ప్రాంతాల్లో బెల్టుషాపులు బహిరంగంగానే అమ్మకాలు జరుపుతున్నా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టనట్లే వ్యవహరిస్తుండడంపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మామూళ్ల మత్తులో జోగుతూ కావాలనే పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని వారిపై విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు కొన్ని చోట్ల మద్యం దుకాణాల యజమానులు సామాన్యుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారన్న ఆరోపణలువినిపిస్తున్నాయి.ప్రభుత్వంలో ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి అమ్మకాలు ఇచ్చినప్పటికీ బెల్ట్ షాపులపై కొరడా గులిపిస్తామంటూ చంద్రబాబుప్రకటనలు గుప్పించారు. కానీ అవేమీ పట్టకుండా ఎక్సైజ్ శాఖ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేపట్టి సుమారు 10 లీటర్లు దొరికిన గాని నాలుగు లీటర్లు మూడు లీటర్లు చూపించి కేసు నమోదు చేయకుండా స్టేషన్ బెయిల్ తో సరిపెడుతున్నారని ఆశ్రమ వాసులు ఆందోళన చెందుతున్నారు, ఏది ఏమైనప్పటికీ ఉన్నత అధికారులు స్పందించి బెల్టు షాపులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు,

# కోనలోవ లో పామాయిల్ మొక్కలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీష దేవి...



**అడ్డతీగల, పెన్ పవర్, ఆగస్టు04:**అడ్డతీగల మండలంలోని కోనలోవ గ్రామంలోని అడ్డతీగల సొసైటీ అధ్యక్షులు బుర్లె. హరిబాబు ఆధ్వర్యంలో పామ్ ఆయిల్ తోటల విస్తరణ మహోత్సవం సోమవారం జరగింది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఉద్యానశాఖ మరియు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించాయి. గ్రామానికి చెందిన రైతులకు పామ్ ఆయిల్ మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రంపచోడవరం శాసనసభ్యురాలు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర %ూ% సంక్షేమ కమిటీ చైర్మన్ గౌ. శ్రీమతి మిరియాల శిరీషదేవి భాస్కర్ మాట్లాడుతూ, పామ్ ఆయిల్ పంట వలన నియోజకవర్గంలోని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలియజేశారు. ప్రభుత్వం రైతులకు త్వరితగతిన సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఇది అందరి పంట అని చిన్న రైతు పెద్ద రైతు అనే తేడా లేకుండా ,రైతులు పామ్ ఆయిల్ సాగు చేయాలని తెలిపారు. పతంజలి వారు రైతులకు పంట గురించి అవగాహన కల్పించారు, తగు సూచనలు చేస్తూ మంచి సదుపాయాలు కల్పిస్తున్నారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. తాము కూడా పామ్ ఆయిల్ పంటను ఈ మధ్యనే వేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగా మొక్కలు వేసే రైతులకు మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఫామ్ ఆయిల్ ఉత్తమ రైతు ములగపాటి. రామాంజనేయ రాజు ను సన్మానించారు. కార్యక్రమంలో పి హెచ్ ఏ.దయానంద్, కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ సైంటిస్ట్ రాజేంద్రప్రసాద్ పామాయిల్ పంట రైతులకు దేశానికి చాలా ప్రాధాన్యత కలిగిన పంటని, ఈ పంట సాగు చేస్తే ఆర్థికంగా లాభం అని తెలిపారు. పతంజలి సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏ.ఎస్ ప్రకాష్ మాట్లాడుతూ పాడేరు జిల్లాలో పామ్ ఆయిల్ సాగు విస్తీర్ణం గణగణనీయంగా పెరుగుతోందని తెలిపారు. పతంజలి సంస్థ రైతులు సుస్థిరమైన అభివృద్ధి సాధించటంలో తమ వంతు పాత్ర సమర్థవంతంగా పోషిస్తుంది తెలియజేశారు. రైతులు పామ్ ఆయిల్ సాగు ద్వారా విదేశీ మారక నిల్వను కాపాడుతూ దేశానికి సేవచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఎన్ ఎం ఈ ఓ పథకం ద్వారా రైతులకు ప్రోత్సాహకాలు అందజేస్తోందని చెప్పారు. ఈ ప్రాంతానికి పామ్ ఆయిల్ పంటను తీసుకురావటంలో ఎన్నో సవాళ్ళు ఎదుర్కొని ఉన్నామని, కానీ ఇప్పుడు ఇక్కడ పామ్ ఆయిల్ సాగు పెరుగుతున్న విధానం చూస్తూ ఉంటే పాడేరు జిల్లా త్వరలో మొదటి స్థానంలో చేరుతుందని ఆకాంక్షించారు.

-4 లో



# ప్రజల ఆశీర్వాదంతోనే సంక్షేమ పాలన సాధ్యం: మంత్రి వాసంశెట్టి



**కాజులూరు, పెన్ పవర్ ఆగస్టు 4 :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రెట్టింపు స్థాయిలో సంక్షేమ పాలన అందించ గలిగారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని అంద్రంగి గ్రామంలో సోమవారం నిర్వహించిన "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామాలలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, "ప్రజల ఆశీర్వాద బలంతోనే కూటమి ప్రభుత్వం నిలబడింది. వారి ఆశల మేరకు పాలన సాగుతోంది. గత ఐదేళ్ల వైకాపా పాలన దందాలు, అరాచకాలు, ఆక్రమణలతో నిండి ఉండగా, ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమం ప్రతీ ఇంటికి చేర్చే విధంగా పాలన సాగుతోంది," అని మంత్రి వ్యాఖ్యానించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత జగన్ రెడ్డి చేపడుతున్న తప్పుడు ప్రచారాలు ప్రజలు నమ్మరని, వారి కుట్రలు విఫలమవుతాయని స్పష్టం చేశారు. "ఇప్పటికే ప్రజలు కూటమికి తగిన గుర్తింపు ఇచ్చారు. ఏడాది పాలనలోనే తమ జీవితాల్లో మార్పు చూశారు. చంద్రబాబు నాయకత్వం లోని ప్రభుత్వం ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, పార్టీ మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణ మూర్తి, మేడి శెట్టి పెద్ద,అంగర కృష్ణ,కొల్లు హనుమంతు చౌదరి, మాజీ సర్పంచ్ పులుగు విజయలక్ష్మి, చక్రం, బొండా శ్రీను, కార్యదర్శి సిహెచ్ సూర్య ప్రకాష్, కార్యదర్శులు,బూత్ క్లస్టర్ ఇంచార్జులు, డీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా సమస్యలకు త్వరిత పరిష్కారం ఇవ్వాలి: కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, పెన్ పవర్ ఆగస్టు 4 :**
జిల్లాలో ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులో పరిష్కరించాల్సిందిగా అధికారులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.
ఈ కార్యక్రమంలో జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ జె.మనిషా, సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, ఎస్ఎస్ఏ పీవో వేణుగోపాల, ఎస్డీసీ జీజీహెచ్ ఎన్.శ్రీధర్ లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా 580 అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాల పంపిణీ, ఆక్రమణల తొలగింపు, ఉపాధి అవకాశాల కల్పన, తల్లికి వందనం, భూముల ఆన్‌లైన్ పద్ధతి, సదరన్ సర్టిఫికెట్లు వంటి అనేక అంశాలపై ప్రజలు చేసిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అర్జీలన్నింటిని ఆర్ఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి, దరఖాస్తుదారులకు తక్షణమే రశీదులు అందజేసినట్టు అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఒకే అంశంపై పునరావృతంగా అర్జీలు రావడం నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను తప్పకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టర్ కార్యాలయ సెక్షన్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## కోనలోవ లో పామాయిల్ మొక్కలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీష దేవి...



- 3 పేజి తరువాయి

పతంజలి సంస్థ ఈ ప్రాంత రైతుల సౌకర్యం కోసం ఐదు పామ్ ఆయిల్ గెలలు సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసిందని, భవిష్యత్తులో రైతుల అవసరార్థం మరిన్ని ఏర్పాటు చేస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యానశాఖ అధికారి కె.ముత్తయ్య మాట్లాడుతూ, పామ్ ఆయిల్ సాగులో ఏజెన్సీ మండలాలు అగ్రగామిగా ఉన్నాయని, సుమారుగా 2000 హెక్టార్లలో పామ్ ఆయిల్ సాగులో ఉందని తెలిపారు. ప్రభుత్వం కొత్తగా పంట వేసిన రైతులకు పతంజలి కంపెనీ ద్వారా ఉచితంగా మొక్కలు ఇస్తుందని, తద్వారా రైతుకు మొక్కలు రూపేనా హెక్టారుకు 29 వేల రూపాయలు సబ్సిడీ వస్తుందని, అదే విధంగా నాలుగు సంవత్సరాలు వరకు ఎరువుల నిమిత్తం సబ్సిడీ రూపంలో మరియు అంతర్ పంటల సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ప్రభుత్వం డ్రిప్ పరికరాలపై రాయితీలు ఇస్తోందని సవివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండలం వ్యవసాయ అధికారి శివ శ్రీనివాస్ ,బీజేపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఈ.స్వప్నకుమారి, సొసైటీ అధ్యక్షులు అధ్యక్షులు బి. హరిబాబు , టిడిపి సీనియర్ నాయకులు జి.తాతారావు, పతంజలి సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ చక్రిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ రాంబాబు , ఫీల్డ్ సూపర్వైజర్స్ సతీశ్, దుర్గాప్రసాద్, కుమార్ పతంజలి సంస్థ సిబ్బంది, ఉద్యానశాఖ, వ్యవసాయశాఖ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## పట్టణంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ

**ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి విశ్వరూప్ - కోఆర్డినేటర్ శ్రీకాంత్**



**అమలాపురం పెన్ పవర్ జూలై ఆగస్టు4 :** పట్టణం లోని 9వ వార్డులో రాష్ట్ర మాజీ మంత్రి సభ్యులు,పార్లమెంట్ ఇంచార్జి పినిపే విశ్వరూప్,అమలాపురం నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ డా:పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యం లో అమలాపురం పట్టణ వైసిపి అధ్యక్షులు సంసాని చంద్ర శేఖర్ అధ్యక్షతన కూటమి ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఇంటింటికి వెళ్లి క్యూర్ ఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరిస్తూ"బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి అమలాపురం నియోజకవర్గ పరిశీలకులు పేరి శ్రీను,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు,పట్టణ మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్యనగేంద్ర మణి,వైస్ ఛైర్మన్ రుద్రరాజు నాని రాజు,పట్టణ బి.సి సెల్ అధ్యక్షులు మత్తపర్తి నాగేంద్ర ,పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాదర్ ,పట్టణ యూత్ అధ్యక్షులు దూడల మణింద్ర (ఫణి) ,మాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ దూడల విరీత దేవి ,ఈతకోట శ్రావణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు




**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 4:** బిడ్డలకు తల్లిపాలు పెట్టడంలో నిర్లక్ష్యం వహించకూడదని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇందిరా భారతి అన్నారు, సోమవారం ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా సీతానగరం మండలంలోని కాటవరం గ్రామంలో అంగన్వాడి కేంద్రం వద్ద తల్లిపాలు ప్రాముఖ్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు కలుషితం లేని శ్రేష్టమైనవని వీటిని పట్టడం ద్వారా బిడ్డలోని రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాలు వారోత్సవాలు ర్యాలీ నిర్వహించారు, తల్లి మర్రిపాలెం ఎంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని తెలిపారు, ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ నాగ దుర్గ మాట్లాడుతూ బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే తల్లి పాలు తాగిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు, తల్లిపాలుతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు, తల్లిపాలు తాగించాలని కోరారు. ప్రధానంగా తల్లిపాల విశిష్టత గంటలోపు ముర్రుపాలు యొక్క ప్రాముఖ్యతను వివరించారు, అనంతరం గోడ కర్రపత్రాలను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొంతిన సత్యవేణి, అంగన్వాడి వర్కర్స్ సిహెచ్ పోసమ్మ, సిహెచ్ బేబీ, ఎమ్ ఎల్ హెచ్ పి. షేక్ చాందీ బేబీ, ఎన్ ఎమ్ ఆర్ . జ్యోతి తదితరులు పాల్గొన్నారు,

## పిజిఆర్ఎస్ ఫిర్యాదుపై అధికార బృందం పరిశీలన.



**ఆలమూరు,పెన్ పవర్, ఆగస్టు 04బీ**మండలంలోని చొప్పెల్ల గ్రామ రెవెన్యూ పరిధిలో నంది గుంట వద్ద ఉన్న సాగు భూమిపై పిజిఆర్ఎస్ లో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం తాహసిల్దార్ ప్రకాష్ బాబు సూచనలతో డిప్యూటీ తహసీల్దార్ టి.సుబ్బరాజు ఆధ్వర్యంలో అధికార బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం దీనిని కొనుగోలు చేసుకుని సాగు చేసుకుంటున్నట్లు భూ యజమాని తెలిపారన్నారు. అలాగే ఇది ప్రభుత్వ భూమి అని స్థానికులు పలువురు పిజిఆర్ఎస్లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఇరు వర్గాలతో చర్చించడం జరిగిందన్నారు. అలాగే దానికి సంబంధించిన డాక్యుమెంట్ల రూపంలో పూర్తి వివరాలను ఇరువురి నుంచి సేకరించి ఉన్నత అధికారులకు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామాయమ్మ,విఆర్ఓ సూర్యప్రకాష్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం





**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 4**

వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పవిత్రోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతతో మార్మోగిపోయింది. సంప్రదాయబద్ధంగా ఋత్వికులు దీక్షాధారణ చేసి, శాస్త్రోక్తంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావుప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9:35 గంటలకు విశ్వక్సేన పూజతో ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో పుణ్యాహవచనం, దీక్షాధారణ, ఋత్విక్ వరుణ, ఆకల్మష హెూమం, నీరాజన మంత్రపుష్పాలు, స్వామివారికి సమర్పణ కార్యక్రమాలను అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సాయంత్రం విశ్వక్సేన పూజ, మృతసంగ్రహణ, అంకురార్పణ, నవమూర్తి ఆవాహన, పంచగవ్య ప్రోక్షణ, పంచశయ్యాధివాసం వంటి ప్రత్యేక పూజలు జరగనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. పవిత్రోత్సవాల సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు శ్రద్ధాభక్తులతో స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీవారి కృప కలగాలని మొక్కులు మానవ మనసులను పావనపరచాయి. పవిత్రోత్సవాలు మూడు రోజులు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈ పవిత్రోత్సవాలు, వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# మోడేకుర్రులో రోడ్డు ప్రమాదం - ఆంబోతు దుర్మరణం..







**కొత్తపేట, పెన్ పవర్, ఆగస్టు4:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మోడీకుర్రు గ్రామంలో సోమవారం ఉదయం విషాదకర ఘటన చోటుచేసుకుంది. అమలాపురం ప్రధాన రహదారిపై గుర్తు తెలియని వాహనం ఓ ఆంబోతును ఢీకొట్టిన ఘటనలో ఆంబోతు అక్కడికక్కడే మృతి చెందింది. ఈవిషాద ఘటనలో తోడుగా ఉండే మరోక ఆంబోతు మృతి చెందిన ఆంబోతును ప్రేమతో సాకింది ఈ దృశ్యం చూపరులను కన్నీటి పర్యంతం చేసింది. ఆం ప్రమాద స్థలానికి తక్షణమే గ్రామ సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి, నాయకులు కుడిపూడి వెంకటేశ్వరరావు సహా గ్రామస్థులు చేరుకుని మృత ఆంబోతుని పుష్పగుచ్చాలతో శ్రద్ధాంజలి ఘటించారు. పాడి రైతుల జీవనంలో పశువులకు ఉన్న ప్రాధాన్యతను ప్రతిబింబించేలా కుంకుమ, పసుపు, పువ్వులతో ఆంబోతును అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జెసిబి సహాయంతో పెద్ద గొయ్యి తవ్వించి, సంప్రదాయ ప్రకారం ఆంబోతు మృతదేహంపై ఉప్పు చల్లి, మట్టితో పూడ్చిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు కన్నీటి పర్యంతమవగా, గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న పశుసంరక్షణ శాఖ ,పోలీసు అధికారులు ,పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలన నిర్వహించారు.

వాహనదారులు వేగంగా వాహనాలు నడపడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పశుపాలన ఆధారంగా జీవించే రైతులకు ఇది గాయంగా మారిందని స్థానిక రైతులు విచారం వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటన, గ్రామం మొత్తాన్ని తీవ్ర భావోద్వేగంలో ముంచేసింది.

## శ్రీ మాణిక్యాంబ అమ్మవారికి బంగారు కవచం సమర్పణ

# చెల్లుబోయిన దంపతుల భక్తిశ్రద్ధ





**ద్రాక్షారామ,ఆగస్టు 4 పెన్ పవర్:**

ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం, పంచారామ క్షేత్రమైన శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి దేవాలయం (శక్తిపీఠాల లో 12వ శక్తిపీఠం) ద్రాక్షారామలో మంగళవారాన్ని పురస్కరించుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ తన సతీమణితో కలిసి అమ్మవారికి బంగారపు పూత గల పవిత్ర చీర కవచంను సమర్పించారు.సంప్రోక్షణ అనంతరం ఆలయ అర్చకులు, వైదికులు అమ్మవారిని శాస్త్రోక్తంగా అలంక రించారు. అమ్మవారి కవచం విరాజిల్లేలా తీర్చిదిద్దడంలో ఆలయ పూజారులు, సేవాసమితి సభ్యులు భక్తిపూర్వకంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ, "అమ్మవారి ఆశీస్సులతోనే మనం ధర్మపరంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతాం. ద్రాక్షారామ వంటి శక్తిపీఠాల్లో సేవ చేయడం నా జీవితానికే గౌరవంగా భావిస్తున్నా. ఇది మా కుటుంబానికీ సాంప్రదాయానికి కట్టుబాటుకు నిదర్శనం" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, అర్చక మండలి సభ్యులు, భక్తులు, ప్రజాప్రతినిధులు, వైదిక సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. అమ్మవారి దర్శనార్థం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి, అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## జనసేన నాయకుడు దేగల సతీష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

**మంత్రి సుభాష్ సన్మానం**



**కాజులూరు,ఆగస్టు 4 పెన్ పవర్:**జనసేన సీనియర్ నాయకుడు దేగల సతీష్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం కాజులూరు మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. అంద్రంగి గ్రామంలో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దేగల సతీష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, కూటమి నాయకుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "సమాజంలో దేగల సతీష్ గారి సేవలు నిరంతరం గుర్తింపుకు గురవుతూనే ఉన్నాయి. ఆయన వంటి యువ నాయకుల త్యాగస్వభావం, ప్రజాపట్ల శ్రద్ధ కూటమికి శక్తిని అందిస్తున్నాయి" అని ప్రశంసించారు.అంతకు ముందు, దేగల సతీష్ నివాసానికి కాజులూరు మండల టీడీపీ కోశాధికారి బొడ్డు నాగమల్లేశ్వర రావు, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గీసాల సతీష్, ఆర్యవటం గ్రామ టీడీపీ అధ్యక్షుడు కురుపూడి దొరబాబు, పుల్లెపు సురేష్ తదితరులు చేరుకొని మర్యాదపూర్వకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కోట తాతబ్బాయి, పేపకాయల బాబ్జి, వీర బ్రహ్మం, కొల్లు హనుమంతు చౌదరి ,సలాది వీరభద్ర రావు, యేరు బండి నాని (వాటర్ ప్లాంట్) తదితరులు కూడా హాజరై, సతీష్‌ను అభినందించారు.సభా వేదికపై దేగల సతీష్‌ను ప్రత్యేకంగా సన్మానించి, ప్రజలతో మమేకమై నడవడమే తన ధ్యేయమని సతీష్ అన్నారు.ఈ వేడుకలు సన్నిహితులు, కూటమి కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొనగా,సాత్వికంగా, సంతోషంగా ముగిశాయి.

## ప్రజల కోసం పనిచేసే వారే శ్రీమంతులు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఆగష్టు 4:**

ప్రజల కోసం పనిచేసే వారే శ్రీమంతులని స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం ముదునూరులో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం అవసరమని అన్నారు. స్థానిక పిహెచ్సి అదనపు గదుల నిర్మాణానికి సర్పంచ్ తన సొంత నిధులు వెచ్చించి పూర్తి చేయడం పట్ల అభినందనలు తెలిపారు. మరో 15 రోజుల్లో అసంపూర్తిగా ఉన్న రైతు సేవా కేంద్రాన్ని పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలతో రైతులు అప్పగిస్తామని ఎమ్మెల్యే చెప్పారు గత ఐదు సంవత్సరాల్లో వైసిపి ప్రభుత్వం లూటీ చేసిందని విమర్శించారు సర్పంచులు ఎంపీటీసీలు అని చెప్పుకోలేని పరిస్థితి వైసీపీ ప్రభుత్వంలో ఉందని అన్నారు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందని ఉద్ఘాటించారు. జనసేన నాయకులు బూరాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం పూర్తిస్థాయిలో నిర్మాణానికి గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఈ కేంద్రం అభివృద్ధి నిమిత్తం తన వ్యక్తిగతంగా 50 వేల రూపాయలు విరాళం ప్రకటించి ఆ సొమ్మును ఎమ్మెల్యేకు అందజేశారు. గత ప్రభుత్వం రైతుల సొమ్మును ప్రభుత్వ ఖాతాలో వేసుకుందని ఆరోపించారు. తొలుత ఆకు తీగ పాడులో శివాలయాన్ని కి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ముదునూరు శివారు ఎస్సీ పేటలో నూతనంగా నిర్మించే ఓ హెచ్ ఎస్ ఆర్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ముదునూరులో పీహెచ్సీలో నిర్మించిన అదనపు గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇసుకపూడి జడ్పీ హెచ్ స్కూలుకు ఆర్వో ప్లాంట్ బహుకరణ



**అంబాజీపేట, పెన్ పవర్, ఆగష్టు 4** విద్యార్థులకు శుద్ధిచేసిన తాగునీరు అందించాలనే సంకల్పంతో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కు మినీ ఆర్వో ప్లాంట్ ను బహుకరించారు. అమలాపురం కు చెందిన రిటైర్డ్ చిత్రలేఖ ఉపాధ్యాయులు ఆకెళ్ల మంగళగిరి శాస్త్రి జ్ఞాపకార్థం కుమారుడు ఆకెళ్ల సుబ్బారావు వారి కుటుంబ సభ్యులు రూ. 50వేల విలువైన మిని ఆర్వో ప్లాంట్ ను బహుకరించారు. ఈ సందర్భంగా మాజీ ఎం.పి.టి.సి. మునుకుట్ల నాగేశ్వరమౌళి మాట్లాడుతూ పాఠశాలలకు దాతల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరధాని లక్ష్మి వరప్రసాద్, పాఠశాల విద్యాకమిటీ చైర్ పర్సన్ పళ్ల స్వామినాయుడు, గ్రామస్థులు దాతలకు అభినందనలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అంబాజీపేట విద్యార్థులు ఎంపిక



**అంబాజీపేట, పెన్ పవర్, ఆగష్టు 4,**రాష్ట్రస్థాయి పోటీలకు అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం కడలి సాయిరాం, ఫిజికల్ డైరెక్టర్ కె. ఆదిలక్ష్మి లు సోమవారం తెలిపారు. రామచంద్రపురం లో ఆదివారం జరిగిన సౌత్ జోన్ అథ్లెటిక్స్ జిల్లాస్థాయి పోటీలలో కే లక్ష్మీ ప్రసన్న తొమ్మిదవ తరగతి, డి దోనేశ్వర్ పదవ తరగతి విద్యార్థులు 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ లో ప్రథమ స్థానాల్లో నిలిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. వీరిని హైస్కూల్ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పి త్రిమూర్తులు, కమిటీ సభ్యులు స్టాఫ్ సెక్రటరీ బిఎస్ఎన్ మూర్తి, పీఈటీలు ఉమా మహేశ్వరరావు, సూర్య కుమారీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## శంఖవరం మండలంలో విషాదం గ్రామ సర్పంచ్ మృతి



**శంఖవరం,పెన్ పవర్ ఆగస్టు 4 :**శంఖవరం మండలం కొంతంగి కొత్తూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన సర్పంచ్ దూడల రామస్వామి (రాంబాబు) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.గ్రామ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన రాంబాబు మృతి పట్ల గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన మృతితో గ్రామంలో విషాద వాతావరణం ఏర్పడింది. పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు సర్పంచ్ కుటుంబానికి సంతాపం తెలిపారు.స్థానికంగా మంచి నాయకుడిగా పేరొందిన రాంబాబు సేవలు ఎన్నటికీ మర్చిపోలేనివిగా గ్రామస్తులు భావిస్తున్నారు.

## ఆగస్టులో ఎండాకాలం

**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 04 :** విచిత్రమైన వాతావరణంతో ప్రజలు విస్తుపోతున్నారు.ముమ్మరంగా వర్షాలు కురిసే ఆగస్టు నెలలో వాతావరణం మండువేసవిని తలపిస్తు అగ్గిరాలుస్తోంది.ఇటువంటి వాతావరణంతో ప్రజలు అల్లాడిపోతున్నారు.ఈ వాతావరణ పరిస్థితుల్లో అనారోగ్య సమస్యలేమైనా రావచ్చనే ఆందోళన చెందుతున్నారు.అయితే అదృష్టవశాత్తూ రిజర్వాయర్లు నిండి కాలువల ద్వారా మండలంలోని చెరువులు నిండివుండటంతో రైతులకు ఎటువంటి ఇబ్బందీ లేకపోవడం కాస్త ఊరట కలిగిస్తున్నది.

## శిశువులకు తల్లిపాలు అమృతంతో సమానం ఐసీడీఎస్ సూపర్వైజర్ అరుంధతి



**ఆలమూరు,పెన్ పవర్, ఆగస్టు 04:** శిశువులకు అత్యంత శ్రేష్టమైనవి తల్లిపాలని,అవి వారికి అమృతంతో సమానమైనవని ఐసీడీఎస్ సూపర్వైజర్ వై.అరుంధతి వ్యాఖ్యానించారు. కొత్తపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఏ.గజలక్ష్మి ఆదేశాల మేరకు ఆగస్టు 1 నుంచి వారం రోజులు పాటు తల్లిపాల ప్రాముఖ్యత వివరిస్తూ వారోత్సవాలు వివిధ అంగన్వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు సోమవారం మండలంలోని నర్సిపూడి సెక్టార్ పరిధిలోని కలవచర్ల అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి అవగాహన ర్యాలీ చేశారు. తల్లిపాలు జీవితకాలం పని చేసే టీకా అని చెప్పవచ్చని, ప్రతి శిశువు మెదడు చురుకుగా పని చేయడంతోపాటు, జ్ఞాపక శక్తి పెరిగేందుకు దోహదపడుతాయని అరుంధతి తెలిపారు. ఆరునెలల పాటు శిశువుకు రోజుకు 12 సార్లు తల్లి పాలు తాగించాలని, ఈ పాలలో విటమిన్ ఏ అధిక మోతాదులో ఉండడం వల్ల పిల్లల కళ్ళు ప్రకాశవంతంగా ఉంటాయని 6 నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలని తెలిపారు. నీళ్లు, తేనె, గ్లూకోజ్ నీరు, జంతువుల పాలు, బయట విక్రయించే పాలు వంటివి ఇవ్వడం ద్వారా శిశువు ఆరోగ్యం పాడవుతుందని సూచించారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతపై స్థానిక మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు సిహెచ్.వెంకటలక్ష్మి, వై.సుశీల, ఏఎన్ఎం కె.వెంకాయమ్మ, ఎంఎల్హెచ్పి సిహెచ్.మౌనిక, ఆశాలు జ్యోతి, సత్యవతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబ్బా పాలు వద్దు తల్లిపాలే ఎంతో ముద్దు

### తల్లిపాల వారోత్సవాల్లో పలువురు వైద్యుల పిలుపు





**కిర్లంపూడి, పెన్ పవర్,ఆగస్టు 4 :** డబ్బా పాలు వద్దు శిశువులకు తల్లిపాలే ఎంతో ముద్దు అని కిర్లంపూడి, వీరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు బాలింతలకు పిలుపునిచ్చారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ,ఎం పూర్ణిమ ఆధ్వర్యంలో కిర్లంపూడి, వీరవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాథమిక కేంద్రాల వైద్యాధికారులు తల్లిపాల ఆవశ్యకతను తల్లులకు విపులంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించడమే కాకుండా, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలన్నారు. శిశువులకు అత్యంత సహజసిద్ధమైన ఆహారం తల్లిపాలు మాత్రమేనని, బిడ్డకు ఆకలి వేసినప్పుడు ప్రతిసారి తల్లిపాలు ఇవ్వాలన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డ ఎదుగుదలకు పోషకాలు అందించడమే కాకుండా, సులభంగా జీర్ణం అయ్యి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు మెదడు అభివృద్ధి బాగా పెరుగుతుందన్నారు. అదే విధంగా పాలు ఇచ్చే తల్లులకు రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడుడమే కాకుండా, మధుమేహ వ్యాధి దరిచేరదన్నారు. కాన్పు కాన్పుకి మధ్య సహజంగా ఎడం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రల వైద్యాధికారులు,డాక్టర్ సాయి హేమాంజలి,డాక్టర్ స్వాతి, ఆయా ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్లు బూసమ్మ,చంద్రకళ, అంగన్వాడి టీచర్లు, బాలింతలు, గర్భవతులు, పాల్గొన్నారు.

## వెంకటపతి రాజు సేవా మనోభావం అంగన్వాడీ పిల్లలకు యూనిఫామ్ లు అందజేత



**తనుమళ్ళ, పెన్ పవర్ ఆగస్టు 4 :** తనుమళ్ళ గ్రామానికి చెందిన రాజవంశీయుల వారసుడు తిరుమలరాజు వెంకటపతి రాజు మానవతా దృక్పథంతో అంగన్వాడీ కేంద్రానికి మద్దతుగా ముందుకు వచ్చారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో విద్యాభ్యాసం పొందుతున్న చిన్నారులకు 8 జతల యూనిఫామ్‌లను స్వయంగా అందజేయడం ఆయన చేసిన విశిష్ట సేవగా నిలిచింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ నేకూరి అరుణ మాట్లాడుతూ, "తనుమళ్ళ రాజవంశీయులచే అంగన్వాడీ కేంద్రానికి ఈ విధంగా మద్దతు అందించడం ఇదే మొదటిసారి. ఇది పిల్లలకు గొప్ప ప్రోత్సాహం. వెంకటపతి రాజు చూపిన సేవా మనోభావం, సామాజిక బాధ్యతా నిర్వాహణ అందరికీ ఆదర్శం," అని అభినందించారు. న్నారుల భవిష్యత్తు బలోపేతానికి తన వంతు సహకారంగా ఈ దాతృత్వం చేశానని వెంకటపతి రాజు తెలిపారు. గ్రామ అభివృద్ధి, బాలల సంక్షేమం తనకు అత్యంత ప్రాధాన్యత ఉన్న అంశాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారులు కొత్త యూనిఫామ్‌లలో కనిపిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## అక్రమ కేసులకి భయపడేది లేదు


### వైయస్ఆర్ విద్యార్థి విభాగం ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ రమేష్ జిల్లెళ్ళ



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 4** :విద్యార్థులు తాగునీరు, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక అవసరాల కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్న సమాచారం అందుకున్న వైయస్ఆర్ విద్యార్థి విభాగం,ఉభయగోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ రమేష్ జిల్లెళ్ళ ఎస్సీ, బీసీ వసతి గృహాలను పరిశీలించగా...క్షణమే స్పందించాల్సిన ప్రభుత్వమే, వాటిని సరిచేయకుండా,ఆయనపై 13 సెక్షన్లతో తప్పుడు కేసు బనాయించడమే కూటమి ప్రభుత్వ రెడ్ బుక్ రాజ్యాంగం అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అదేశాల మేరకు ఈ అన్యాయంపై ఆగ్రహించిన అమలాపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ , రామచంద్రపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ ,డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్య ప్రకాష్ కలెక్టరేట్ వద్దకు చేరుకొని తీవ్రంగా స్పందించారు. ప్రశ్నించినంత మాత్రాన అక్రమ కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం ఇప్పటి కూటమి ప్రభుత్వానికి అలవాటైపోయింది అంటూ ఆయన మండిపడ్డారు.

## రైతులకు సేవలు అందించాలి


### మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు





**కపిలేశ్వరపురం పెన్ పవర్ ఆగస్టు 4 :**రైతులకు రుణాలు, ఎరువులు పంపిణీ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిమెన్ కమిటీ సభ్యులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వేగుళ్ల జోగేశ్వరరావు సూచించారు.. కపిలేశ్వరపురం మండలం అంగర కండ్రిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా పుత్సల శ్రీనివాస్, డైరెక్టర్ లు గా కర్రి పార్వతీ, మాత వెంకటరమణ ల పదవీ బాధ్యతలు స్వీకారం కార్యక్రమంలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల పాల్గొని,అనంతరం జరిగిన సభను ఉద్దేశించి మాట్లాడారు. రైతాంగ సమస్యలు పరిష్కారం కొరకు సమిష్టిగా రైతులు పోరాడితేనే పరిష్కారానికి నోచుకుంటాయని ఎమ్ ఎల్ ఏ వేగుళ్ల సూచించారు. రైతులలో ఐక్యంగా పోరాట స్ఫూర్తి కొరవడిటవలనే వారి సమస్యలు పరిస్కరించుటలో నిర్లక్ష్యానికి గురవుతున్నాయి అని ఎమ్ ఎల్ ఏ వేగుళ్ల అన్నారు. పి ఏ సి ఎస్ త్రీ మెన్ కమిటీ ఛైర్మన్ గా రైతుల సేవలో నిష్పక్షపాతంగా పనిచేస్తానని పుత్సల శ్రీనివాస్ అన్నారు.తనకు త్రీ మెన్ కమిటీ ఛైర్మన్ బాధ్యతలు అప్పగించిన ఎమ్ ఎల్ ఏ వేగుళ్ల కు ధన్యవాదాలు తెలిపారు.వేగుళ్ల ఆశయాలకు అనుగుణంగా తాను వ్యవహరిస్తానని పుత్సల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగర సర్పంచ్ వాసా కోటేశ్వరరావు,తిరునాతి వెంకటేశ్వర రావు, టీడీపీ అధ్యక్షుడు బలవరెడ్డి సత్తిబాబు,అల్లూరి రామ కృష్ణ చౌదరి, వల్లూరి వీరబాబు, సిఈఓ మెండు శ్రీనివాస్, కొండేటి నాగేశ్వర రావు,ఎంపీటీసీ అడ్డాల శ్రీనివాస్, పువ్వుల చిట్టి బాబు,త్రిపురశెట్టి నాని, అధిక సంఖ్యలో ఎన్ డి ఏ కూటమి శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షునిగా పిల్లా అర్జున్ సారథి







**గోకవరం, పెన్ పవర్, ఆగస్టు 04 :** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా వెదురుపాక గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పిల్లా అర్జున్ సారధి (చంటిబాబు)నియమితుల య్యారు.అదేవిధంగా ప్రధానకార్యదర్శులుగా గోకవరం గ్రామానికి చెందిన గునిపే భరత్,రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన నారా ప్రసాద్ లు నియమితులయ్యారు.ఈ నియామకాలు పట్ల పిల్లా అర్జున్ ప్రసాద్, గునిపే భరత్,నారా ప్రసాద్ లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, మండలంలోని పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపగా పార్టీ మండల నాయకులు కార్యకర్తలు వీరికి అభినందనలు తెలియజేశారు.

## మత ప్రచారంపై సమాచారం సేకరణ



**కపిలేశ్వరపురం పెన్ పవర్ ఆగస్టు 4:** మండలంలో కోరుమిల్లి గ్రామం నందు ఉన్నటువంటి సెయింట్ మదర్ స్కూల్ లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మత ప్రచారం జరుగుతుందని అందిన ఫిర్యాదు మేరకు డిప్యూటీ.ఇఓ రామచంద్రపురం రామలక్ష్మణ రావు పాఠశాలను సందర్శించడం జరిగింది.ఈ విచారణలో పాఠశాల విద్యార్థులను,ఉపాధ్యాయులను ఫిర్యాదు చేయబడిన వారి నుండి సమాచారం సేకరించడం జరిగింది.పాఠశాల యొక్క తరగతి,టాయిలెట్స్ పరిశీలించారు. ఉన్నతాధికారులకు వివరాలు అందజేస్తామని తెలియపరిచారు. కార్యక్రమంలో ఎం ఈ ఓ కె.తాతారావు , ఎం ఐ ఎస్ సి ఆర్ ఎం టి సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు మండలాలకు బంగారు వరలక్ష్మి కానుక: కంబాల శ్రీనివాస్




**అడ్డతీగల, పెన్ పవర్ ,ఆగస్ట్04:** మండల కేంద్రమైన అడ్డతీగల లో సోమవారం రామసేతు అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల. శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాయి సన్నిధి కళ్యాణ మండపంలో అడ్డతీగల, గంగవరం, వై. రామవరం, రాజవొమ్మంగి మండలాలకు చెందిన ఆడపడుచులకు లాటరీ పద్ధతిలో బంగారు వరలక్ష్మి కానుక గా 5500 రూపాయల విలువచేసే వరలక్ష్మి రూపులను అందజేశారు . ప్రతి మండలానికి 30 చొప్పున నాలుగు మండలాలకు 120 వరలక్ష్మీ రూపులను అందజేశారు. అనంతరం వచ్చిన ప్రతి ఆడపడుచుకు పసుపు, కుంకుమలు, జాకెట్ ముక్క అందజేశారు. వచ్చే సంవత్సరము ఇదే విధముగా ఆడపడుచులకు భారీ సంఖ్యలో రూపులు అందజేయడం జరుగుతుందని, సభాముఖంగా కంబాల. శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు తో పాటు సుమారు 5000 మంది 4 మండలాల నుంచి పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి స్టాలిన్ బాబు పరామర్శ



**అంబాజీపేట, పెన్ పవర్, ఆగష్టు 4**అనారోగ్యంతో అమలాపురంలోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంబాజీపేటకు చెందిన కొల్లి సత్యనారాయణ ను వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు నేలపూడి స్టాలిన్ బాబు సోమవారం పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వర్గాలను కోరారు. పరామర్శించిన వారిలో సీనియర్ నాయకులు మైలే ఆనందరావు, సాధనాల బాలకృష్ణ, ఇసుకపట్ల శ్రీనివాసరావు,దాకారపు వెంకన్న, గోసంగి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## జగ్గంపేట నియోజవర్గ అభివృద్ధి కమిటీ సభ్యుడిగా భూపాలపట్నం ప్రసాద్



**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 4** :జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ గా జ్యోతుల నవీన్ కుమార్ తోపాటు మరో 13 మంది సభ్యులను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రకటించడం జరిగింది. ఆ కమిటీలో కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన నియోజవర్గ టిడిపి నాయకులు వి.వి.బి ప్రసాదరావు ( భూపాలపట్నం ప్రసాద్ )ను నియోజవర్గ అభివృద్ధి కమిటీలో సభ్యుడిగా స్థానం కల్పించామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఇర్రిపాకలో జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ప్రకటించారు.ఈ సందర్భంగా భూపాలపట్నం ప్రసాద్ ని పలువురు టిడిపి నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ సహకారంతో జగ్గంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తన వంతు సహకారం అందిస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో కమిటీలో స్థానం కల్పించినందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు, అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ లకు ఈ సందర్భంగా ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమ రేషన్ బియ్యం నిల్వలపై పోలీసుల దాడి - వ్యక్తి పై కేసు నమోదు




**ఆత్రేయపురం,పెన్ పవర్ ఆగష్టు 4:** ఆత్రేయపురం మండలంలోని ర్యాలి గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి విక్రయిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన మద్దుల వెంకటేశ్వరావు తనకు చెందిన కిరాణా షాప్‌లో రేషన్ బియ్యాన్ని నిల్వ చేసి, వ్యాపార ప్రయోజనాల కోసం విక్రయిస్తున్నాడని పోలీసులకు విశ్వసనీయ సమాచారం రావడంతో . స్పందించిన ఆత్రేయపురం ఎస్ఐ ఆధ్వర్యంలోని పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో వెంకటేశ్వరావుకు చెందిన షాప్‌లో 15 బస్తాలుగా నిల్వ పెట్టిన రేషన్ బియ్యం గుర్తించబడింది. వాటి మొత్తం బరువు సుమారు 340 కిలోలుగా ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ సరుకులను ఇటువంటి అక్రమ మార్గాల్లో వినియోగించడం నేరమని పోలీసులు హితవు పలికారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## గోపాలపురంలో అంగన్వాడీల నిరసన



**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్ట్ 4**ప్రభుత్వం ఇచిన్ సెల్ ఫోన్లు పనిచేయడం లేదని వాటిని మార్చాలంటూ మండలంలోని ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.పాత ఫోన్ల స్థానంలో కొత్త ఫోన్లు ఇప్పించాలని సిడిపిఓ మమ్మీ కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ గతంలో సెల్ ఫోన్లను అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చారన్నారు.వాటి నుండి కేంద్రాల్లో ఆయా కార్యక్రమాలను ఆప్ల ద్వారా పంపించేవారన్నారు.ప్రస్తుతం ఆ ఫోన్లు పనిచేయడం లేదన్నారు.అయితే దీంతో పది సమస్యలు ఉత్పన్నమయ్యి సాంకేతిక పరమైన లోపాలు తలెత్తుతున్నాయని వాపోయారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పాత సెల్ఫోన్ల స్థానంలో కొత్త సెల్ ఫోన్లను ఇప్పించాలని కోరారు.గతంలో వాడి పని చేయని సెల్ఫోన్లను స్థానిక కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలను తిప్పి కొట్టాలి



**ఉంగుటూరు , పెన్ పవర్, ఆగస్టు 4:** చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి న తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించడం అతనికి వెన్నెతో పెట్టిన విద్య అని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మరడ వెంకట మంగారావు అన్నారు. బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం అక్కుపల్లి గోకవరంలో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయకుండా ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో గణాంకాలతో వివరించారు. రాష్ట్ర బూత్ వింగ్ సెక్రెటరీ పాపారావు బాబ్జి, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు పుప్పాల గోపి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మందా జయలక్ష్మి, గ్రామ సర్పంచ్ మిద్దె సత్యవతి, ఎంపీటీసీ సభ్యులు దేవదాసు విజయనిర్మల, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బీసీ నాయకులు కొ రిపల్లి శ్రీనివాసరావు, కైకరం ఎంపీటీసీ సభ్యుడు అప్పన్న కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వేధింపులకు గురిచేస్తున్న ప్రైవేట్ బ్యాంకుల వేధింపులు

# ఆగడాలు అరికట్టాలి, కఠినంగా శిక్షించాలి

### సిపిఎం కెవిపిఎస్ సిఐటియు డిమాండ్




**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 4:** అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి దళిత బలహీన వర్గాల మహిళలను వేధింపులకు గురిచేసి భౌతిక దాడులు చేసి వారిని మరణానికి కారణం అవుతున్న ప్రైవేటు బ్యాంకుల ఆగడాలను అరికట్టాలని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కేవీపీఎస్ సిపిఎం సిఐటియు దళితసేన తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెంవెంకటేశ్వరరావు కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. దుర్గాప్రసాద్,ఎన్ బలరాం తదితరులు మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వివిధ ప్రైవేట్ బ్యాంకులు ఫైవ్ స్టార్ ఆర్బిఎల్ కార్డ్, కోటక్ మహీంద్రా కార్డ్, ఎస్బిఐ కార్డ్, మ్యాక్సిమల్ బ్యాంక్, కోస్టల్ బ్యాంక్ మహేంద్రా ఫైనాన్స్, శ్రీరామ్, చిట్స్ బంధన, టాటాక్యేపిటల్ లాంటి బ్యాంకులనుండి చాలామంది అమాయకులకు అధికవడ్డీలకు అప్పులు ఇస్తున్నారు కుటుంబ అవసరాలు,అనారోగ్యాలు, పిల్లల చదువులు, ఇంటి నిర్మాణాల పేరుతో ఈ ప్రైవేట్ బ్యాంకుల నుండి దళితులు, బలహీన వర్గాలకు చెందిన మహిళలు, యువకులు అప్పులు తీసుకొని అధిక వడ్డీలు చెల్లించలేక చాలా ఇబ్బందులకు గురియగుచున్నారు వారు వాపోయారు.ఈ ప్రైవేట్ బ్యాంకులు వడ్డీ, చక్రవడ్డీలు వేసి బలవంతపు వసూళ్ళకు పాల్పడుతున్నారని వీటిని తట్టుకోలేక చాలామంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఉదాహరణ అల్లవరం మండలం,తాడికోనకు చెందిన ఒక దళిత మహిళ, అంగన్వాడీ వర్కర్ గెడ్డం మణికుమారి ఆత్మహత్య చేసుకొని మరణించిందని, ఈ ప్రయివేటు బ్యాంకుల వారు భౌతికదాడులకు కూడా పాల్పడుతున్నారు. ఉదాహరణ కాట్రేనికోన మండలం, పల్లంకుర్రు గ్రామానికి చెందిన విప్పర్తి మోహనరావు అనే దళిత యువకుడిపై మహీంద్రా ఫైనాన్స్కు చెందినవారు భౌతికంగా దాడిచేసి గాయపర్చారని, ఇలా చాలా గ్రామాల్లో వేధిస్తున్నారు. అనివార్య కారణాల వల్ల అప్పుకట్టకపోతే ప్రైవేటు బ్యాంకుల ఏదెంట్లు ఇంటిముందు కూర్చొని కదలడం లేదు ప్రయివేటు బ్యాంకువాళ్ళు అర్ధరాత్రి వరకు ఇంటి ముందు నుంచి కదలడం లేదని మహిళల్ని వెకిలి చేష్టలతో వెకిలి చూపులతో మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని లైంగిక వేదింపులకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేధింపులకు గురి చేస్తున్న ప్రైవేటు బ్యాంకులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ బ్యాంకుల యాజమాన్యాలతో తక్షణం జిల్లాలో మీటింగ్ పెట్టి స్పష్టమైన ఆదేశాలకు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కలెక్టర్ ని కోరడం జరిగింది.ఈకార్యక్రంలో బాదితులు గెడ్డం ఏసురాజు విపర్తి మోహనరావు దళిత సేన జిల్లా అద్యక్షులు డేవిడ్ అంబేద్కర్ తదితరులు పాల్గోన్నారు.

## బ్యాంకు- ఏటీఎం..మధ్యలో మద్యం దుకాణం




**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 4:**అయినవిల్లి మండలం ముక్తేశ్వరం గ్రామంలో ప్రధాన బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మధ్య ఏర్పాటు చేసిన బ్రాందీ షాపు తో ప్రజల ఇబ్బందులు పడుతున్నారు.బ్యాంకుకు వెళ్లాలంటే మందుబాబుల ఆగడాలతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారి పక్కనే బ్యాంకుల మధ్యలో బ్రాందీ షాపు ఏర్పాటుకు అధికారులు ఏ విధంగా అనుమతులు ఇచ్చారో అర్థం కావటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిత్రం ఏమిటంటే అయినవిల్లి మండలంలో దాదాపుగా బెల్ట్ షాపులన్నీ జిల్లా పరిషత్ హై స్కూల్ కు పది ,ఐదు మీటర్ల దరిదాపుల్లోనే కలవు. విచ్చలవిడిగా ముందు ప్రియులు మందును సేవించి స్కూలు వాతావరణము కలుషితం చేయుచున్నారు. మద్యపానం పాటదారుల షాపులు యజమానులు , ఎక్సైజ్, పోలీసులతో మిలాకత్ అయ్యారని, పట్టించుకునే నాధుడే లేడని ,చూసి చూడనట్లు శాఖాధికారులు వ్యవహరిస్తున్నారని, విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులకు భద్రత లేని పాఠశాలలగా తయారయ్యాయి. ప్రభుత్వం ఎన్ని సౌకర్యాలు కల్పించినా సామాన్యుడు సైతం జడ్పీ హైస్కూల్లో తమ పిల్లలను చేర్పించి చదివించడానికి ముందుకు రాకపోవడానికి కారణం మద్యపాన ప్రియుల ఆగడాలు ముఖ్య కారణం అని వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు చేయడం తప్ప ఫిర్యాదుదారునికి రక్షణ లేకుండా ఉంది. కాబట్టి విద్యాశాఖ అధికారులు ప్రకటనలు కాదు, మీ లోపం లేదు, విద్యాబోధనలో లోపం లేదు ,ప్రభుత్వం సమకూర్చే విద్యార్థులకు సంక్షేమ కార్యక్రమాల్లో లోపం లేదు, కారణం తమ పిల్లలకు సరైన భద్రత కల్పించని హై స్కూల్ వద్ద మద్యపాన బెల్ట్ షాపులే ప్రధాన కారణం.ఎంత హాస్యకరమైన విషయం అంటే మిట్ట మధ్యాహ్నం జడ్పీ హైస్కూల్ దరిదాపుల్లో సోడా షాపులో మద్యపానం బాటిల్స్ పోలీసులు తనిఖీ చేసి దొరికినా సరే బెల్ట్ షాపుల వారిని ఏమీ చేయకుండా వదిలేశారు. ఎందుకు వదిలేసారో ఆయా శాఖ డిపార్ట్మెంట్ వారి విజ్ఞతకు తెలుసని ప్రజలు అంటున్నారు. ఇంక ఫిర్యాదు చేసిన వారికి దిక్కు ఎవరు.అందువల్లే తిండికి డబ్బులు లేకపోయినా అప్పులు చేసి తమ పిల్లలకు భద్రత ఇచ్చే ప్రైవేట్ పాఠశాలలో తమ పిల్లలను చదివించుచున్నారు జిల్లా కలెక్టర్ ఈమధ్య సమావేశం ఏర్పాటు చేసి బెల్ట్ షాపులపై చెమఖా విధులుతామని, ఎక్కడ ప్రజలకు ఇబ్బంది కలిగిన బెల్ట్ షాపులు ఉన్న తగిన చర్యలు తీసుకుంటామని చెప్పినా వారి పనులు పెరిగినవే తప్ప తగ్గలేదు.కాబట్టి అధికారులారా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే పాఠశాల దరిదాపుల్లో బెల్ట్ షాపులు నిషేధించండి.తగిన చర్యలు తీసుకోండి .ప్రభుత్వం ఎన్ని ప్రకటనలు చేసిన విద్యార్థుల సంఖ్య పెరగరు..కారణం హైస్కూల్ దరిదాపుల్లో పిల్లలకు భద్రత లేదు.కాబట్టి విద్యాశాఖ వారైనా విషయం జిల్లా కలెక్టర్ పై అధికారులు దృష్టిలో పెట్టి హైస్కూల్ దరిదాపుల్లో మద్యం బెల్ట్ షాపులను తొలగించండి అని వేడుకొంటున్నారు.

## రాజవొమ్మంగి పల్లె సమస్యలపై చట్ట పరిష్కారాలు



**పల్లెనిద్రలో మమేకమైన ఎస్ఐ నరసింహమూర్తి**

**ఫ్రెండ్షిప్ దేను అవగాహన వేదికగా మార్చిన పోలీసులు**

**రాజవొమ్మంగి పెన్ పవర్ ఆగష్టు 04:** రాజవొమ్మంగి మండలంలోని అప్పలరాజుపేట గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో జరుగుతున్న సమస్యలు తెలుసుకోవడం, ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, పోలీసులపై ఉన్న భయాన్ని తొలగించడం వంటి ముఖ్య ఉద్దేశాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఎస్ఐ నరసింహమూర్తి తెలిపారు. ఫ్రెండ్షిప్ దేను పురస్కరించుకొని గ్రామంలో రాత్రివేళ బస చేసిన ఆయన, అక్కడి ప్రజలతో కలిసి భోజనం చేయడం ద్వారా మానవీయతను చాటారు. "మేము పోలీసులం కాదు, మీ కుటుంబంలో ఒకరివలె. మీకు ఏ కష్టం వచ్చినా నేరుగా చెప్పండి. మీకు తోడుగా మేముంటాం" అని చెప్పిన ఎస్ఐ, గ్రామస్థుల సమస్యలు ఏకాగ్రతతో విన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చట్టబద్ధమైన పరిష్కారాలు ఎలా సాధ్యమవుతాయో వివరంగా తెలియజేశారు. పల్లెనిద్ర కార్యక్రమం ఉద్దేశమే ప్రజల మధ్యకే వెళ్లి, వారి బాధలు అడిగి తెలుసుకుని, చట్ట మార్గంలో వారికి సహాయపడడమేనని అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహమూర్తి ఇచ్చిన సూచనలు గ్రామస్తుల హృదయాలను తాకాయి. పొలాల్లో విద్యుత్ తీగలు వేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, వెంటనే వాటిని తొలగించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తలకవచం తప్పనిసరిగా ధరించాలని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, అది ప్రాణాంతక పరిణామాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ఇంటి ముందు రహదారులపై చెట్లు, రాళ్లు, ఇతర ఆటంకాలు ఉండరాదన్నారు. ప్రభుత్వ పథకాలను పొందాలంటే అవసరమైన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అర్హులు మాత్రమే వాటి ప్రయోజనాన్ని పొందాలని తెలిపారు. కుటుంబ కలహాలు, భూ తగాదాలు, వ్యక్తిగత సమస్యలు మొదలైనవి పోలీసులకు చెప్పాలన్నారు. ఆ సమస్యలకు చట్టబద్ధంగా పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు.యువత మద్యం, చెడు అలవాట్లకు దూరంగా ఉండి, తమ కుటుంబం గౌరవాన్ని నిలబెట్టాలని చెప్పారు. చదువు కన్నా ముందు మంచితనమే ఎదగాలన్నారు. "మన ఇంటి వారు మన కోసం ఎదురు చూస్తుంటారు. మనం బాధ్యత లేకుండా ప్రవర్తిస్తే, బాధ వాళ్లదవుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ జీవించాలి" అని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అమలవుతున్న ప్రత్యేక చట్టాలు, పోలీసుల విధులు, ప్రజల హక్కులు, బాధ్యతలు వంటి విషయాలను సుదీర్ఘంగా వివరించిన ఎస్ఐ నరసింహమూర్తి, ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచే దిశగా మరో మెట్టు ఎక్కారు. "తెలివిగా ఉండాలి అంటే పుస్తకం చదవడమే కాదు చట్టాన్ని తెలుసుకోవడమూ అవసరం" అని అన్నారు.ఫ్రెండ్షిప్ డే రోజున స్నేహితుడిలా గ్రామంలోకి వచ్చి, కుటుంబ సభ్యుడిలా సమస్యలు అడిగి తెలుసుకుని, చట్టాల పట్ల బోధన ఇచ్చిన నరసింహమూర్తి మానవతా దృక్కోణానికి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. పల్లె ప్రజల మనసుల్లో పోలీసులపై నమ్మకాన్ని పెంచేలా ఈ కార్యక్రమం సాగిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.



## ఆలమూరు ఎంఎస్ఓగా డిటి సుబ్బరాజు.



**ఆలమూరు,పెన్ పవర్, ఆగస్టు 04**స్థానిక మండలానికి పుల్ అడిషనల్ ఛార్జ్(ఎఫ్ఎసి)తో ఎంఎస్ఓగా స్థానిక డిప్యూటీ తహసిల్దార్ టీ.సుబ్బరాజు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం డిస్ట్రిక్ట్ సివిల్ సప్లైస్ ఆఫీసర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇంతవరకు ఎంఎస్ఓగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్.గాయత్రి పద్మ రాయవరం, కపిలేశ్వరపురం, మండపేట మండలాలకు ఎమ్మెస్వోగా నియమించారు. ఈ సందర్భంగా సుబ్బరాజు విలేకరులతో మాట్లాడుతూ గతంలో మండపేట పరిధిలో ఎంఎస్ఓగా చేసిన అనుభవం ఉందన్నారు. ఆ అనుభవాన్ని అంతా వినియోగిస్తూ ప్రజలకు అందించే సివిల్ సప్లైస్ సర్వీసులలో ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆయన వివరించారు.

## శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయం వద్ద నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ఆలమూరు,పెన్ పవర్,ఆగస్టు 04**ఆలమూరు మండలం చింతలూరు గ్రామములో వేంచేసియున్న శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానం వద్ద భక్తుల సౌకర్యార్థం స్వచ్చ భారత్ స్కీము ద్వారా (బ్లాకు 1 కి 3 లక్షలు చొప్పున) రూ 24 లక్షలతో మొత్తం 8 టాయిలెట్ బ్లాక్స్ నిర్మాణానికి దేవస్థానం ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి సోమవారం భూమి పూజ నిర్వహించారు. మండల నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు, ఆలయ ఆసాదులు, అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఆటో డ్రైవర్ల శాంతియుత ర్యాలీ



**గోకవరం, పెన్ పవర్, ఆగష్టు 04** మాకు ప్రభుత్వం ఇస్తానంటున్న 10 వేల రూపాయలు వద్దని ఆటో డ్రైవర్లు అందరికీ ఉపాధి చూపించాలని గోకవరం శ్రీజైదుర్గాభవాని ఆటో యూనియన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నెల 15 వ తారీఖు నుండి మహిళా శక్తి పథకం పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్న కారణంగా ఆటో డ్రైవర్లు తమ ఉపాధి కోల్పోనున్నారని, అయితే ప్రభుత్వం వారు ఏటా పదివేల రూపాయలు ఆటో డ్రైవర్లకు అందిస్తున్నారనే వార్తలు వింటున్నామని కానీ 11 పదకొండు నెలలపాటు ఉపాధి లేకుండా ఉండలేమని ఆటో యూనియన్ నాయకులు తెలిపారు.తమకు ఉపాధి కల్పించాలని కోరుతూ మంగళవారం గోకవరంలో శాంతియుత ర్యాలీ చేపట్టనున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు.

## ఆ రహదారితో ప్రజలు అవస్థలు



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్టు 4 :** పెద్దాపురం – జగ్గంపేట రహదారిలో రాజీవ్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి అప్రోచ్ మార్గం ఛిద్రమై ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో కల్వర్టు నిర్మాణం చేపట్టకపోవడంతో ఆ కాలనీలో వినియోగించిన మురుగు నీరంతా రహదారిపై పారి ఆ మార్గం పూర్తిగా పాడై గుంటలు పడి పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు

# అనారోగ్య బాధ్యతునికి మానవతా ఆర్థిక సహాయం



**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 4 :** స్థానిక బిసి కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వ్యక్తికి మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ తరపున ఆరువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా సంస్థ మండల శాఖ చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు,అధ్యక్షులు రాపాక ఫణి కిషోర్ లు మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్రా రెడ్డి ఆదేశాల మేరకు ఆపదలో ఉన్న వారి ఒక్క కన్నీటి బొట్టు నైనా తుడవాలనేదే మా సంస్థ ధ్యేయం అన్నారు.అందులో భాగంగానే సంస్థ అధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.ఇటీవల వేళ్ళచింతలగూడెం గ్రామంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా ఎంతోమంది పేదలు నిరాశ్రులయ్యారన్నారు.విషయం తెలుసుకున్న సంఘ సభ్యులు వెంటనే స్పందించి బాధితులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ఆపద వచ్చినచోట తమ సంఘ సభ్యులు ఉంటారన్నారు.ఆపదలో ఉన్నవారు సంస్థ సభ్యులకు తమ ఇబ్బందులను తెలియజేస్తే ఆదుకోవడం జరుగుతుందన్నారు.కిడ్నీలు పాడై అనారోగ్యంతో బాధపడుతున్న బిసి కాలనీ వాసికి సంస్థ సమకూర్చిన 5000 రూపాయలు అలాగే కన్వీనర్ నెల్లి చంద్రశేఖర్ దాతృత్వంతో ఇచ్చిన 1000 రూపాయలు కలిపి బీసీ కాలనీ సంఘం సభ్యులకు అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జన సైనికులు సమిష్టిగా పనిచేయాలి : సువర్ణ రాజు



**గోపాలపురం, పెన్ పవర్, ఆగస్టు 4:** జనసేన పార్టీ సైనికులు ఐక్యంగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు అన్నారు. నియోజకవర్గంలోని నల్లజర్ల మండలంలోని చీపురు గూడెం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు జి వరుణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగాయి. మండల పార్టీ అధ్యక్షులు బాపిరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సువర్ణ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు అంతా సమిష్టిగా పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకుని పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎఫ్ 1 పరీక్షలకు సిద్ధం చేయాలి
# ఎంఈఓ 2 మల్లేశ్వరరావు



**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 4** :ఆగస్టు రెండో వారంలో నిర్వహించనున్న ఎఫ్ వన్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని మండల విద్యాశాఖ అధికారి 2 మల్లేశ్వరరావు సూచించారు. సోమవారం మండలంలోని పిడతమామిడి, లొద్దిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయిని పరీక్షించారు. అలాగే పలు రికార్డులను విద్యార్థుల నోట్ బుక్స్ ను పరిశీలించారు. అకాడమిక్ క్యాలెండర్ అనుసరించి సిలబస్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఆయన వెంట ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

# జొన్నాడ జాతీయ రహదారిపై తప్పిన పెను ప్రమాదం
# స్వల్ప గాయాలతో బయటపడ్డ కొత్తపేట ఎంపిడివో




**ఆలమూరు,పెన్ పవర్, ఆగస్టు 04:** మండలంలోని జొన్నాడ 216(ఏ)జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జాప్యంతో సర్వీస్ రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా తయారైన విషయం విధితమే. రోడ్డుకు ఇరువైపులా గుంతలు ఏర్పడి, రాళ్లు తేలిపోయి ఉన్నాయి. దీంతో వాహనాలను నడపడానికి వాహనదారులు, అలాగే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల స్థానికులు రోడ్డుపై నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో కొత్తపేట మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి నరేష్ కుమార్ రాజమండ్రి నుండి కొత్తపేట కారులో వెళుతున్నారు. ఇంతలో ఆయన కారు గుంతల్లో పడి డివైడర్ పైకి ఎక్కి పల్టీ కొట్టి తలకిందులుగా పడిపోయింది. సమయానికి వెనుకగా ఏ విధమైన వాహనాలు రాకపోవడంతో తృటిలో పెను ప్రమాదం తప్పి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వెంటనే అక్కడ ఉన్న హైవే పెట్రోలింగ్ సిబ్బంది సాయి కుమార్, స్థానికులు స్పందించి ట్రాఫిక్ నియంత్రించారు. విషయం తెలుసుకున్న ఆలమూరు ఎంపిడివో ఏ.రాజు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని అయన్ని పరామర్శించి హాస్పటల్ కి తరలించారు. సర్వీస్ రోడ్డు సరిగ్గా లేకపోవడం వల్ల వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగిందని వారు వివరించారు.

# నూకాలమ్మకు వెండి ఆభరణాలు బహూకరణ



**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్ట్ 4 :** పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో కొలువైన నూకాలమ్మ అమ్మవారికి దాతలు వెండి ఆభరణాలు బహుకరించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. రాంబాబు రెడ్డి తెలిపారు. విశాఖపట్నంకు చెందిన బండారు శ్రీనివాస సత్యేంద్ర, పద్మజా నాయుడు దంపతులు అమ్మవారికి నూతన వెండి కవచం, ఆయుధ సహిత హస్తములు, సూర్యచంద్రులు బహుకరించారన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు దాతలకు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

# కేంద్ర స్థాయి పోటీ పరీక్షలకు కోనసీమలో కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

## పార్లమెంట్ లో కోరిన ఎంపీ హరీష్ బాలయోగి




**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 4 :**విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని అందులో భాగంగా కేంద్ర స్థాయి పోటీ పరీక్షలకు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి నియమం 377 ప్రకారం కోరడం జరిగిందని తెలిపారు. కోనసీమ జిల్లాలో పెద్ద సంఖ్యలో యువత ఉన్నారని , వీరిలో చాలామంది పోటీ పరీక్షలకు చురుకుగా సిద్ధమవుతున్నారని వీటిలో యూపీఎస్సీ , ఎస్ ఎస్ సీ , ఐబీపీఎస్ , ఆర్ ఆర్ బీ వంటి కేంద్ర సంస్థలు నిర్వహించే నియామక పరీక్షలు, ఎన్టీఏ నిర్వహించే జే ఈ ఈ, నీట్ వంటి ప్రవేశ పరీక్షలు ఉన్నాయని, జిల్లాలో ప్రస్తుతం ఈ కేంద్ర స్థాయి పరీక్షలకు నియమించబడిన కేంద్రాలు లేవని లేఖలలో పేర్కొన్నారు. ఫలితంగా, అభ్యర్థులు సుదూర ప్రాంతాలైన రాజమండ్రి, కాకినాడ లేదా విజయవాడ వంటి నగరాలకు ప్రయాణించాల్సి వస్తుందని, ఆర్థిక ,రవాణా వంటి సవాళ్లను విద్యార్థులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులకు స్థానిక పరీక్షా కేంద్రాల సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.వసతులు లేని సందర్భాలలో పరీక్షలకు విద్యార్థులు గైర్హాజరు అవడం వల్ల వారి అవకాశాలను కోల్పోతున్నారని ముఖ్యంగా, కోనసీమలో ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలు, డిజిటల్గా సిద్ధమయ్యాయని పాఠశాలలు మరియు పరిపాలనా మద్దతు వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయని వీటిని ఈ పరీక్షలను సురక్షితంగా మరియు సమర్థవంతంగా నిర్వహించడానికి ఉపయోగించుకోవచ్చునని అన్నారు. అందువల్ల, ప్రభుత్వం మరియు సంబంధిత పరీక్షా అధికారులు కోనసీమ జిల్లాను, ప్రధాన కేంద్ర నియామకాలు ప్రవేశ పరీక్షలకు ఒక సాధారణ కేంద్రంగా నియమించడాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.తద్వారా స్థానిక అభ్యర్థులు ఒత్తిడి లేకుండా పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి వీలుంటుందని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
# రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్




**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 4:** నేడు ఎక్కువగా జరుగుతున్న సైబర్ క్రైమ్ జాబ్ ఫ్రాడ్ వంటి మోసాలు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ సూచించారు సోమవారం. మండలంలోని నెల్లిపూడిలో ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్ జాబ్ ఫ్రాడ్ వంటి మోసాలకు గురైనట్లయితే వెంటనే బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రాణం చాలా విలువైనదని మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. వాహనాలు స్పీడ్ గా నడపడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని హెల్మెట్ లేకుండా వాహనలు నడప వద్దన్నారు. మహిళ రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ ప్రతి మహిళ సెల్ఫోన్లోను ఉండాలన్నారు. అత్యవసర సమయంలో ఎస్ఓఎస్ బటన్ క్లిక్ చేయాలని తద్వారా రక్షణ పొందవచ్చున్నారు. సైబర్ క్రైమ్ కు గురైనట్లయితే వెంటనే 19 32 నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. గంజాయి సారా వంటి మత్తు పదార్థాల వాడకం కు యువత దూరంగా ఉండాలన్నారు. గంజాయి రవాణా తో యువత చెడు మార్గం వైపు వెళ్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని గంజాయి రవాణా సంబంధించి ఈగల్ టీం 1972 కు సమాచార అందించాలన్నారు .రవాణా శాఖ ఉన్నతాధికారులతో చర్చించి త్వరలో డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ఏర్పాటు చేస్తామనన్నారు. అనంతరం గ్రామంలో సమస్యలను గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి, ఎస్సై వెంకటేష్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కిర్లంపూడి మండలం టిడిపి అధ్యక్షుడిగా వీరంరెడ్డి కాశీబాబు



**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 4 :** కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబును జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సోమవారం ప్రకటించారు. కాశీబాబు గతంలో కిర్లంపూడి మండలం జడ్పీటీసీగా పనిచేయడమే కాకుండా, జగ్గంపేట నియోజకవర్గం రైతుగా విభాగం అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పార్టీలో చురుకైన పాత్ర పోషించే వీరంరెడ్డి కాశీబాబును మండల తెలుగుదేశం పార్టీ పగ్గాలు అప్పజెప్పడంతో మండలంలోని పలువురు పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కాశీబాబు మాట్లాడుతూ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల జ్యోతుల నెహ్రూ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ మండలంలోని పార్టీ నాయకులు సహకారంతో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మండల పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గ అభివృద్ధి చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ లకు ఈ సందర్భంగా కాశీబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. కాశీ బాబుతో పాటు మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా ఆళ్ళ శ్రీమన్నారాయణ, మండల ప్రధాన కార్యదర్శిగా గొడే దొరబాబు, మండల కార్యనిర్వాహక కార్యదర్శులుగా జంపన రవి వర్మ, పెనగంటి బాబ్జి, కాకిలేటి వెంకటరాజు, మండల కార్యదర్శిగా మురా సత్తిబాబు,సేనాపతి గంగబాబు,నీలం వీరబాబు, మండల కోశాధికారిగా పిరాట్ల కృష్ణమూర్తి నియమితులయ్యారు. ఎన్నికైన నూతన కమిటీని పార్టీ నాయకులు అభినందించారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి- శ్రీరామ్మూర్తి




**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 4** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నాయకులు సమిష్టిగా పాటుపడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి,ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ లు అన్నారు.గోపాలపురం పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎంపిక ఆదివారం రాత్రి జరిగింది.ఆ పార్టీ జిల్లా నాయకులు కుసం రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి పలువురు ముఖ్య నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీకి పునాది లాంటి వారన్నారు.నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీకి సంబంధించిన కార్యక్రమాలపై కల్పించాలన్నారు.గతంలో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్నారు.కార్యక్రమంలో భాగంగా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులుగా వింత అమర ప్రసాద్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో వైసీపీ నేతలు షేక్ వల్లీ,ముల్లంగి శ్రీనివాస రెడ్డి,గెల్లా శ్రీను,బొంత శ్రీరాములు,పెంటపాటి రమేష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెన్నుపూసలో కంటి ఏర్పడి చికిత్స పొందుతూ యువకుడు మృతి


**రాజవొమ్మంగి పెన్ పవర్ ఆగస్టు 04**రాజవొమ్మంగి మండలంలోని నెల్లిమెట్ల గ్రామానికి చెందిన సుబ్బారావు 30 అనే యువకుడు వెన్నుపూసలో ఏర్పడ్డ కంటి కారణంగా చాలా రోజులుగా తీవ్ర నొప్పులతో బాధపడుతున్నాడు. రోజురోజుకూ సమస్య పెరిగిపోవడంతో మెరుగైన చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేరాడు. వైద్యుల సూచన మేరకు అతనికి ఇటీవల శస్త్రచికిత్స నిర్వహించారు. కానీ సమస్య చాలా రోజులుగా కొనసాగుతున్నందున, శస్త్రచికిత్స అనంతరం కూడా శరీర పరిస్థితి మెరుగుపడలేదు. నెమ్మదిగా ఆరోగ్యం క్షీణించడంతో 2025 ఆగస్టు 4వ తేదీ ఉదయం ఆసుపత్రిలోనే సుబ్బారావు మృతి చెందాడు.ఈ విషయంలో రాజవొమ్మంగి ఎస్సై నరసింహమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కార్మిక పోరాటాల పురిటి గడ్డ సిఐటియు




**కుక్కునూరు,పెన్ పవర్, ఆగస్టు 4 :** కార్మికుల పోరాట గడ్డ సిఐటియు అని సిఐటియు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ అన్నారు.సోమవారం కుక్కునూరు లో జరిగిన సిఐటియు 7వ మండల మహాసభ లో ఆయన మాట్లాడారు.కార్మికుల సమస్యలుపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం సిఐటియు అని కొనియాడారు. సమాన పనికి సమాన వేతనం ప్రభుత్వాలు ఇవ్వక చాలి చాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులను ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాటాలు చేస్తుందని అన్నారు.నేడు పాలక వర్గాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మిక చట్టాలను మార్చుతూ తీవ్రమైన అన్యాయం చేస్తుందని విమర్శించారు. సిఐటియు భవిష్యత్ కార్యాచరణ కోసం ప్రతి మూడేళ్ల ఒకసారి మహాసభలు నిర్వహిస్తుంది అని అన్నారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి మడవి దుర్గారావు,మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు,సిఐటియు నాయకులు షేక్ వలిపాషా,పోచారపు వెంకటేశ్వర్లు,వెంకన్నబాబు,కారం రాజేశ్వరి,కారం నాగలక్ష్మి, కమల,మహమ్మద్ వలి పాషా,కారం రమేష్,పులదాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల టిడిపి ప్రధాన కార్యదర్శిగా గొడే దొరబాబు



**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 4:** కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా రాజుపాలెం గ్రామానికి చెందిన (బిసి) పెరిక కులానికి చెందిన గొడే దొరబాబుని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియమించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పజెప్పిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ లకు ఈ సందర్భంగా దొరబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల ప్రధాన కార్యదర్శిగా దొరబాబు నియామకం పట్ల మండలంలోని పలువురు టిడిపి పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బాల మందిరం ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు...



**ఆలమూరు,పెన్ పవర్,ఆగస్టు 04**భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీమతి అంగర లక్ష్మీ కాంతం ఎడ్యుకేషనల్ సొసైటీ వారి బాల మందిరం ఆధ్వర్యంలో ఈనెల 11వతేదీ సోమవారం సాయంత్రం సంధిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు బాల మందిరం వ్యవస్థాపకులు కృష్ణ శ్రీ తెలిపారు.పాఠశాల స్థాయిలో 6,7,8,9 తరగతుల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు జరుగుతాయన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆగస్టు 15 వ తేదీ జరిగే భారత పతాకావిష్కరణ సభలో గ్రామ పెద్దలు,మండల విద్యాశాఖ అధికారులచే బహుమతులు అందజేస్తామన్నారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 7వతేదీలోగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వి.వి.ఎస్.ఎన్.మూర్తి వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

చిత్రలేఖనం అంశాలు

6,7తరగతులు.... పాఠశాలలో జెండా వందనం.

8 వ తరగతి....... స్వాతంత్ర్య సమరయోధుడు (ఎవరైనా ఒక దేశభక్తుని) చిత్రం.

9 వ తరగతి...... స్వతంత్ర్య భారత దేశ ప్రగతి.

## టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బూరెడ్డి వాసు



**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 4** : టిడిపి గోపాలపురం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా బూరెడ్డి వాసు నియమితులయ్యారు.దీనికు సంబంధించి పార్టీ అధినాయకత్వం నుండి ఉత్తర్వులు అందినట్లు వాసు తెలిపారు.స్థానిక టిడిపి సీనియర్ నాయకులు బూరెడ్డి బంగారయ్య తనయుడు అయిన వాసు పార్టీ క్రియాశీలక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు.యువనాయకులుగా పేరు పొందిన ఆయన పార్టీ అధికారంలో లేనప్పుడు అహర్నిశలు శ్రమించారు.పార్టీ విజయానికి ఎంతో కృషి చేశారు.అటువంటి యువ నాయకుడికి పట్టణ పార్టీ అధ్యక్షుడిగా నియమించడం పట్ల పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

## తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుల ఎన్నిక



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 4:** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో సోమవారం జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత ఎన్నికలు కూడా నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గంలోని జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా జగ్గంపేటకు చెందిన జీను మణిబాబు, గండేపల్లి మండల అధ్యక్షుడుగా సింగంపాలెంకు చెందిన పోతుల మోహనరావు, కిర్లంపూడి మండల అధ్యక్షుడిగా భూపాలపట్నంకు చెందిన వీరంరెడ్డి రామలింగేశ్వరరావు ( కాశి బాబు), గోకవరం మండల అధ్యక్షుడిగా వెదురుపాక చెందిన పిల్ల అర్జునసారథి (చంటిబాబు)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరందరూ మాట్లాడుతూ తమకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు నియోజకవర్గంలోని టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ కోసం అహర్నిశలు పని చేసి పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ మండల కమిటీలు అనుబంధ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మంగళవారం అనుబంధ కమిటీలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నూతన పార్టీ అధ్యక్షులను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, సొసైటీ మాజీ చైర్మన్ జ్యోతుల మణి, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ , జ్యోతుల అనీష్ నెహ్రూ పలువురు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం గ్రామం దుర్గమ్మ తల్లి ఆలయంలో 18 శక్తి పీఠాలు ప్రతిష్టాపన



**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 4:** కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో మొదటి అంతస్తులో ఉన్న వన దుర్గ అమ్మవారి ప్రాంగణంలో 18 శక్తి పీఠాలు ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ ఆధ్వర్యంలో దుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహా చండీ హెూమం, గణపతి హెూమం నిర్వహించారు.అష్టాదశ శక్తిపీఠాల ప్రతిష్టాపన కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కి వేద పండితులు ఆశీర్వచనాలతోపాటు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారు ప్రసాద్,వైస్ సర్పంచ్ రేవూరి శ్రీను, మాజీ ఎంపీటీసీ సత్తిరాజు, కనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ మెంబర్లు పైలా దత్తయ్య, పొడుగు నరసింహం,పైలా గోవింద్, పసుపులేటి గొల్లయ్య,గంధం వెంకన్న, కొలమూరి బుజ్జి, గంధం శివ, భారీ స్థాయిలో ఐదు గ్రామాల ప్రజలు పాల్గొని పూజలు నిర్వహించారు.

# మలేరియా,డెంగ్యూ వ్యాధులు పై అవగహాన ర్యాలీ

**అల్లవరం, పెన్ పవర్, ఆగష్టు 04**బోడసకుర్రు గ్రామపంచాయితీ ఏరియాలో గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్వర్యంలో దోమ కారక వ్యాధులు మలేరియా, డెంగ్యూ మరియు బోదకాలు వ్యాదులు పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించినారు. అందులో భాగంగా కాలానుగుణంగా సంభవించు వ్యాదులపట్ల ప్రజలకు అవగాహన కల్పించి, సదరు మంచినీటి కుళాయి వద్ద ముగ్గు, బ్లీచింగ్ చల్లించి శానిటేషన్ చేయించినారు. ఇంటి ఆవరణలో ఎవరికి వారే పరిశుభ్రంగా ఉంచుకొనవలెను అని అన్నారు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు,పాలక వర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, ఎంపిటిసి-%×% సభ్యురాలు శ్రీమతి దొమ్మేటి శాంతి భవాని, హెల్త్ సూపర్ వైజర్ సాపే సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ వనచర్ల సత్యనారాయణ, ఎం.ఎల్.హెచ్.పి లు శ్రీమతి నల్లి విజయ, శ్రీమతి రాపాక సౌమ్య, పంచాయితీ కార్యదర్శి శ్రీ బి.ఆదిశంకరం, వి.ఆర్.ఓ శ్రీ ఉందుర్తి చిట్టిబాబు, గ్రేడ్-5 సెక్రెటరీ డి.బాబ్జీ, ఏఎన్ఎం లు శ్రీమతి డి.ఉమా భవాని, శ్రీమతి జి.బేబీ దుర్గ, బిల్ కలెక్టర్ శ్రీ ఐ.వి.వి.వినాయకుడు, సచివాలయం ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు, డ్వాక్రా యానిమేటర్లు, ఆశ వర్కర్లు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ విజయవంతం




**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 4 :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ ఆర్ వై ఎస్ ఎస్- ఏపీ సీఎన్ ఎఫ్ సమన్వయంతో, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్స్ విహెచ్ఏ కోసం ప్రత్యేకంగా మూడు రోజుల పాటు ప్రకృతి వ్యవసాయం పై శిక్షణా కార్యక్రమం ముమ్మిడివరం డివిజన్ పరిధి,ముమ్మిడివరం మునిసిపల్ ఆఫీస్ లో మండల్ అగ్రికల్చర్ అధికారుల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. మండల్ అగ్రికల్చర్ అధికారు లు అయిన ప్రశాంతి కుమార్ మాట్లాడుతూ వి ఏ ఏ లు ఆర్ ఎస్ కే స్థాయిలో ఏపీ సీఎన్ ఎఫ్ సిబ్బంది తో కలిసి రైతులను మర్చి యూరియా వాడకం తగించాలని చెప్పడం జరిగింది.మండల్ అగ్రికల్చర్ అధికారు లు వాణి మాట్లాడుతూ కమిషనర్, కలెక్టర్ ఆదేశించిన

విధంగా యూరియా వాడకం తగ్గించడానికి రైతులలో అవగాహన పెంచాలని, ఏపీ సీ ఎన్ ఎఫ్ సహకారం తీసుకోవాలని చెప్పడం జరిగింది. నేచరల్ ఫార్మింగ్ అసోసియేట్ అనంతకుమార్ మాట్లాడుతూ ఇంట్రడ్యుకేషన్ ఏపీ సీ ఎన్ ఎఫ్ గురించి వివరించడం జరిగింది.శిక్షణ కార్యక్రమం లో భాగంగా విజయ్ కుమార్ ద్వారా ప్రకృతి వ్యవసాయంలో శాస్త్రీయత గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమంనిర్వహించారు.

# శ్రీవారి సేవలో జిల్లా వాసులు



**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 3** తిరుమల తిరుపతి శ్రీవారి సేవలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన భక్తులు పాల్గొన్నారని ఆలిండియా విష్ణు సహస్రనామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు సత్యనారాయణ తెలిపారు.గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలోని పల్లంట్ల గ్రామానికి చెందిన సత్యనారాయణ తన సతీమణి విజయలక్ష్మితో కలిసి పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఉంటారు.అందులో భాగంగానే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుండి సుమారు 250 మంది భక్తులను సమకూర్చారు సత్యనారాయణ దంపతుల సారద్యంలో వీరంతా తిరుమల తిరుపతి చేరుకున్నట్లు ఆయన తెలిపారు.అక్కడ మండపంలో శనివారం ఉదయం నుండి ఆదివారం ఉదయం వరకు 24 గంటలు 108 సార్లు విష్ణు సహస్రనామ పారాయణం చేస్తామన్నారు.అనంతరం కోలాటం స్వామి వారి సంకీర్తనలు వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తమకున్న పరిజ్ఞానంతో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు.ఎంతో ప్రయాసకు వోచి కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి వారి సన్నిధికి వచ్చి విష్ణు సహస్రనామం పారాయణం చేసిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.గత 40 ఏళ్లగా తిరుమల తిరుపతిలో విష్ణు సహస్రనామ కల్చరల్ ఫెడరేషన్ అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## మండల టిడిపి కార్యదర్శిగా మూరా సత్తిబాబు



**కిర్లంపూడి,పెన్ పవర్, ఆగస్టు 4:** ర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా బూరుగుపూడి గ్రామానికి చెందిన మురా సత్తిబాబును జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియమించారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు టీడీపీ కార్యకర్తలు ,అభిమానులు సత్తిబాబు అభినందించారు. ఈ సందర్భంగా మూరా సత్తిబాబు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో మండల టిడిపి కార్యదర్శిగా పదవీ బాధ్యతలు అప్పగించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు, జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 4:** రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై డి. రామ్ కూమార్ సూచించారు, సీతానగరం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని మరికొందరికి అవగాహన కల్పించాలన్నారు, చదువుకున్న వాళ్లు కూడా ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోతునడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. కొరియర్ పేరుతో మోసాలు జరుగుతున్నాయని లాటరీ పేరుతో మోసాలు వీడియో కాల్స్ చేసి స్క్రీన్ రికార్డ్ చేసే బ్లాక్ మెయిలింగ్ తదితర నేరాలకు పాల్పడుతున్నారన్నారు, స్మార్ట్ ఫోన్లు మంచి కోసం ఉపయోగించుకుంటే జీవితం సాఫీగా ఉంటుందన్నారు. సోషల్ మీడియా ఫేక్ ఫోటోలను చూసి ఆకర్షణకు లోనై మోసపోకూడదన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఎక్కువగా సైబర్ నేరాలకపాల్పడుతున్నారన్నారు ప్రతి ఒక్కరు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు, ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 నెంబర్ కు డయల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు, అదేవిధంగా నార్త్ జోన్ శక్తి టీం ఆధ్వర్యంలో శక్తి యాప్ పై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం. భారతి ట్రైనింగ్ ఎస్సై బి. సురేష్, ఏ ఎస్సై వీర్రాజు, కానిస్టేబుల్ విశ్వనాథరెడ్డి, కానిస్టేబుల్ శ్రీనివాస్, దుర్గ భవాని, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

# జర్నలిస్టు సమస్యలపై, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం




**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 04**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టు సమస్యలపై, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం అంద జేస్తున్న సందర్భంగా, సోమవారం ఉదయం గుంటూరు జిల్లా కలెక్టరేట్ లోని శంకరన్ హాల్ లో, పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ, కు గుంటూరుజిల్లా ఏపీ డబ్ల్యు జే ఎఫ్,ఏపీ బి జె ఏ , అసోసియేషన్ల ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఏపీ డబ్ల్యు జే ఎఫ్ గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ పట్నాల సాయికుమార్,వరదల మహేష్ ఏపీ బి జె ఏ గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ బోస్క సువర్ణ బాబు,జనరల్ సెక్రటరీ కేశంశెట్టి శ్రీనివాస,రవి గుంటూరు నగర అధ్యక్షులు ప్రమోద్ జనరల్ సెక్రెటరీ షణ్ముఖ,శ్యామ్యూల్ వంశీ, పెన్ పవర్,శ్రీనివాస్,వెంకట సాయి,తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# చంద్రన్న బీమా ... కార్యకర్తల కుటుంబాలకు గొప్ప ధీమా

## పున్నారావు, పోతురాజు కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

## యువనేత లోకేశ్ నాయకత్వంలో పార్టీ భవిష్యత్‌లో గొప్ప విజయాలు సాధిస్తుంది : ప్రత్తిపాటి




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 04 :**

తెలుగుదేశం సైనికుల సంక్షేమం.. సంతోషానికి టీడీపీ అధినాయకత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని, ప్రమాదవశాత్తూ మరణించిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం.. కార్యకర్తల పిల్లల యోగక్షేమాలు, చదువు సంధ్యలు చూడటంలో పార్టీ ఎప్పుడూ ముందుంటుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. కార్యకర్తల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన చంద్రన్నబీమా నిజంగా లక్షలాది టీడీపీ కుటుంబాలకు గొప్ప ధీమాగా నిలుస్తోందని ప్రత్తిపాటి తెలిపారు.

**పున్నారావు, పోతురాజు కుటుంబాలకు అండగా ఉంటాం...**

ఇటీవలి కాలంలో రెండు వేర్వేరు దుర్ఘటనల్లో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు టీడీపీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి స్థానిక క్యాంప్ కార్యాలయంలో ప్రమాద బీమా పరిహార చెక్కులు అందించారు. చిలకలూరిపేట పట్టణానికి చెందిన దాసరి పున్నారావు, యడ్లపాడు మండలం మైదవోలు గ్రామవాసి పల్లపు పోతురాజులు ఇటీవల మరణించిన నేపథ్యంలో, ప్రత్తిపాటి సోమవారం వారి కుటుంబసభ్యులతో మాట్లాడి, ఒక్కో కుటుంబానికి పార్టీ అందించిన రూ.5లక్షల విలువైన చెక్కులు అందించి, వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకున్నారు. పార్టీ పటిష్టత, గౌరవం కోసం పాటుపడిన పున్నారావు, పోతురాజుల ఆత్మకుశాంతి కలగాలని వారి కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటామని ప్రత్తిపాటి చెప్పారు.

**యువనేత లోకేశ్ సారథ్యంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుంది**

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనంత కార్యకర్తల బలం టీడీపీకి ఉందని, వారే పార్టీ సైన్యమని. ప్రజలకు మంచి చేయడంలో వారు నిస్వార్థంగా తమసేవలు అందిస్తారని తెలిపారు. అటువంటి కార్యకర్తల్ని ఆదుకోవాలన్న ధృఢచిత్తంతో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రమాదబీమా సౌకర్యం కల్పించారన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక పార్టీకి యువరక్తం ఎక్కించి నూతనోత్తేజం తీసుకొచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. లోకేశ్ సారథ్యంలో పార్టీ ఇటీవలే కోటిసభ్యత్వాలు పూర్తిచేసుకుందని, కోటిమంది సైన్యాన్ని నడిపించడంలో, వారి సాధకబాధకాలు తెలుసుకోవడంలో యువనేత లోకేశ్ చురుగ్గా వ్యవహరిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. సొంత సోదరుడిలా అన్నివేళల కార్యకర్తలకు అండగా నిలుస్తున్న లోకేశ్ నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు.

# అది ఏ ఐ వీడియో

## గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్.

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.04**

ఓ మహిళతో గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్ వీడియో కాల్ మాట్లాడుతున్నట్లు వీడియో వైరలవుతోంది. దీనిపై ఆయన స్పందించారు. '20ఏళ్లుగా టిడిపి గెలవని చోట నేను ఎమ్మెల్యే అయ్యాను. దీన్ని తట్టుకోలేక నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఏ ఐ తో రూపొందించిన ఫేక్ వీడియోలను వైరల్ చేస్తున్నారు. మీకు (ఓ ఛానల్) ధైర్యముంటే ఈ వీడియో నిజమని నిరూపించండి. దీనిని వైరల్ చేస్తున్న ప్రతి ఒక్కరిపై న్యాయపరమైన చర్యలు ఉంటాయి' అని ఎమ్మెల్యే హెచ్చరించారు.

# నరసరావుపేట ఆర్డీఓ కె.మధులతకు సన్మానం




**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 4**

ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయం మరమ్మత్తులకు గురికావడంతో ఆర్డిఓ కె.మధులత పల్నాడు జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి రీ మోడలింగ్ చేయించి సుందర భవనంగా తీర్చిదిద్ది ఇటీవల పల్నాడు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ చేతుల మీదుగా ఆర్ డి ఓ కార్యాలయాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అందుకు గాను నేడు టీడీపీ, వైసీపీ, జాతీయ బిజెపి, జనసేన, సీపీఐ, సీపీఎం, వి సి కె, బీఎస్పీ, ఎంఐఎం తదితర పార్టీల నేతలు ఆర్ డి ఓ ను దుశాలువా తో ఘనంగా సత్కరించారు.

# వీర జవాన్ల కుటుంబలకు ఆగస్టు 15 లోగా ఇంటి పట్టాల మంజూరు

## -తహసిల్దార్ మేకా శ్రీనివాసరావు




**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 4**

మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ మరియు వీఆర్వోలు,రెవిన్యూ సమావేశంలో భాగంగా తహాసిల్దార్ మేక శ్రీనివాసరావు అధ్యక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ,దేశ రక్షణకై పని చేసే ఆర్మీ సైనికులు యుద్ధంలో ఎవరైనా మరణించి ఉన్న వారి కుటుంబాలకు వార్ డెత్ క్రింద ఇళ్ల స్థలాలను కేటాయించే విధంగా,గుర్తించి కేటాయించిన లబ్ధిదారులను ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజున కలెక్టర్ గారి సమక్షంలో పట్టాలను మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు.సోమవారం జరిగిన గ్రీవెన్స్ కు సంబంధించి మూడు అర్జీలు వచ్చాయని,అలాగే కౌలుదార్లుకు పంట సాగు హక్కు పత్రము(క్రాపు కల్టివేషన్ రైట్ కార్డ్) పొందుటకు మండల రెవెన్యూ పరిధిలో గల గ్రామల రెవెన్యూ అధికారులకు టార్గెట్లు నిర్దేశించామని, ప్రస్తుతం ఓసీ జనరల్ కేటగిరి కులాలకు సంబంధించి కూడా కౌలుదార్లకు కౌలు కార్డుల పై అన్నదాత సుఖీభవ వర్తిస్తుందని తెలిపారు.ప్రస్తుతం అన్నదాత సుఖీభవ పడని భూ యజమానులను గుర్తించి అర్హులైన వారిని గ్రీవెన్స్ నమోదు చేయించామని, రైతులు నీటి తీరువా బకాయిలను తక్షణమే చెల్లింపులు జరిపి ప్రభుత్వానికి సహాయ పడాలని వారన్నారు. ల్యాండ్ ఎక్విజేషన్ ఇంటి నివేశన స్థలాల విషయమై కొన్ని గ్రామాలలో మార్కెట్ రేట్లకు,గవర్నమెంట్ వారి ఇచ్చు రేట్లకు రైతులు సుముఖంగా లేరని,రేట్ల విషయమై పై అధికారులు సూచనల తరువాత రైతుల అభిప్రాయాల సేకరణ అనుమతులతో ల్యాండ్ ఎక్వియేషన్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.ప్రస్తుతం రీ సర్వేలో భాగంగా కొన్ని గ్రామాలకు గ్రామ సభలు నిర్వహించి గ్రౌండ్ ట్రూథింగ్ చేయాల్సి ఉందన్నారు.కానీ సరియైన సర్వే ఎక్యూప్మెంట్ సమస్య ఉన్నందున పై అధికారులకు తెలపడం జరిగిందని,ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో డిటి శాంతా లక్ష్మి,సీనియర్ సహాయకులు ప్రసన్నకుమారి,గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# కారంపూడి గిరిజన సొసైటీ భూములకు రెక్కలు

## ఆన్లైన్ పేరుతో మాయాజాలం..వసూళ్ల దందా అధికారులు, అధికార పార్టీ నాయకుల పేర్లు చెప్పి భారీగా వసూళ్లు..?

**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు: 4**

మేజర్ గ్రామపంచాయతీ కారంపూడిలోని వినుకొండ రోడ్డు నందు గల గిరిజన సొసైటీ భూములకు రెక్కలు వచ్చాయి. ఈ భూములను సాగు చేస్తున్న గిరిజన రైతులకు కొంతమంది నాయకులు అధికారులు, అధికార పార్టీ నాయకుల పేర్లు చెప్పి ఆన్లైన్ చేపిస్తామంటూ ఆన్ లైన్ మాయాజాలం పేరుతో అమాయక గిరిజనులను మోసం చేసి భారీగా డబ్బులు దండుకుంటున్నారు. వాస్తవంగా గిరిజన సొసైటీ పేరు మీద ఉన్న భూములు అమ్మడానికి కొనడానికి అవకాశం లేదు. భూములను అమ్ముకునే విధంగా రాజమర్గంలో తమ భూములు అమ్ముకునే విధంగా చేస్తామంటూ ఆన్ లైన్ లో మార్పులు చేపిస్తామంటూ ఈ విధంగా కారంపూడిలో జోరుగా ప్రచారం జరుగుతుంది. యాభై వేల నుండి లక్ష యాభై వేల వరకు ఆన్ లైన్ లో మార్పులకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా 22 భూములు కూడా ఆన్ లైన్ లో మార్పులు చేపిస్తామని వసూళ్లకు పాల్పడుతున్న వైనం కారంపూడిలో కనబడుతుంది. సొసైటీ భూమిని సాగు చేసుకుంటున్న కొంతమంది రైతులు ఈ విధమైన మోసానికి గురవుతున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా కొంతమంది అమాయక ప్రజల నుండి ఎస్టీ కార్పొరేషన్ లోన్లు, ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని కూడా వసూలు చేస్తున్నట్లు సమాచారం. . ఇప్పటికైనా అధికారులు, అధికార పార్టీ నాయకులు అమాయక గిరిజనులను మోసం చేస్తున్న దళారుల పై చర్యలు తీసుకోవాలని గిరిజన రైతులు కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ ను ఫోన్ ద్వారా వివరణ కోరగా ఆన్లైన్ విషయంలో ఏమైనా మార్పులు చేర్పులు కావాలనుకునే వారు స్వయంగా కార్యాలయనికి వచ్చి అర్జీ సమర్పించాలని సమర్పించిన అర్జీ పూర్తిగా వాస్తవ అయితే ఆన్లైన్ లో చేర్పులు మార్పులు చేస్తామని తెలిపారు. కొంతమంది ఆన్ లైన్ లో పేర్లు మార్పిస్తామని రెవెన్యూ శాఖ పేరు చెప్పి డబ్బులు అడిగితే అటువంటి సమాచారాన్ని వెంటనే తనకు తెలియచేయాలని ప్రజలు కాని రైతులు కాని ఎవ్వరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వవలసిన అవసరం లేదని రెవెన్యూ శాఖకు సంబంధించిన పనులు ఏవైనా ఉంటే నేరుగా కార్యాలయానికి వచ్చి అర్జీలు సమర్పిస్తే మీ సమస్యలు పరిష్కరిస్తానని తహసీల్దార్ తెలిపారు.

# రూ. 5 లక్షల విలువైన చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నసీర్

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.04**



సీఎం సహాయనిధి ద్వారా పేదల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో సోమవారం ఇద్దరికీ రూ.5 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుకను ఎమ్మెల్యే నసీర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పేదలకు ఆరోగ్యపరంగా అండగా నిలుస్తున్నామని తెలిపారు. గుంటూరు నగరంలో జీజీహెచ్ లో కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో పేదలు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుకున్నప్పటికీ వారికి సీఎం రిలీఫ్ ద్వారా ఆదుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సుమారు రూ.4.50 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించామని వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో ఏ సమయంలోనైనా వైద్యపరంగా తమను సంప్రదించవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ తెలిపారు.

# 11వ రోజు శ్రీ కంచి కామాక్షమ్మ అమ్మ వారి శ్రావణ మాస పూజలు




**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు,4:**

మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రావణమాసం 11వ రోజు శ్రీ బూరెల రామప్రసాద్-లలిత దంపతులు. శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూరెల అరుణకుమారి ఆధ్వర్యంలో కంచి కామాక్షమ్మ అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ అభిరామ్ అని అమ్మవారి భక్తుడు ఉన్నాడు. ధ్యాననిస్టులో ఉన్న సమయంలో మహారాజు గారు ఆ ప్రదేశానికి వస్తారు. ఆ సమయంలో ధ్యాననిస్టులో ఉన్న ఆ భక్తుడు రాజు చూడలేదు. మహారాజు గారికి నన్ను చూసి లెగవలేదని కోపం వచ్చింది. మహారాజు ధ్యాననిస్టులో ఉన్న ఆ భక్తున్ని తట్టి లేపి తిధి అడిగాడని,భక్తుడు పూర్ణిమ అని చెప్పాడనీ అరుణ కుమారి పేర్కొంది. కానీ ఆరోజు అమావాస్య. మహారాజు కు కోపం వచ్చి వెంటనే సభ ఏర్పాటు చేశాడు మహారాజు. అమ్మ తన బిడ్డను రక్షించుకోవడం కోసం తన చెవి కమ్మను విసిరి వేస్తుంది అంతటా వెలుగు నిండిపోయిందనీ, అమ్మ లీలలు ఎన్నెన్నో మరెన్నో ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బి హేమ పద్మ, ఎం.నళిని,ఎండూరి సూర్యప్రభ, టి వాణి,దర్శి శశికళ, బొలిశెట్టి శ్రీలక్ష్మి,ఎం గృహలక్ష్మి కమిటీ సభ్యులు మరియు భక్తుల పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం విజయవంతం





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 4**

నరసరావుపేట పట్టణంలోని 27, 28, 29వ వార్డుల పరిధిలో ఆదివారం రాత్రి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం డా. అరవింద్ బాబు ఇంటింటికీ తిరిగి, ప్రజలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. ప్రతి ఇంటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎలా పొందాలో, వాటి ప్రయోజనాలేమిటో ప్రజలకు తెలియజేశారు. ముఖ్యంగా పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుంబాభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు ఆసక్తిగా స్వీకరించగా, ప్రభుత్వ పథకాలపై ఆసక్తిగా స్వీకరించగా, ప్రభుత్వ పథకాలపై సానుకూల స్పందనను వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలతో మమేకమవుతూ, సంక్షేమాన్ని అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఎప్పుడూ సిద్ధంగా ఉంది అని డా. అరవింద్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ నాగసరపు సుబ్బరాయ గుప్త, చంద్రశేఖర్,క్రాంతి, వెంకట్రావు తదితర టిడిపి నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.. మేయర్ రవీంద్ర




**పెన్ పవర్ , గుంటూరు, ఆగస్టు.04**

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ వంటి వేదికలకు స్థానికంగా పరిష్కారం కాని తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు వస్తుంటారని, సదరు ఆర్జీలను ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దేశిత గడువులోగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర అధికారులకు తెలిపారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ ను అదనపు కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 20 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అదనపు కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో సూపరిండెంట్ ఆధ్వర్యంలో సిబ్బందిని కేటాయించి, ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా మొత్తం 31 ఫిర్యాదులు అందాయని, పట్టణ ప్రణాళిక విభాగం 9, ఇంజినీరింగ్ విభాగం 5, రెవెన్యూ విభాగం 8, ప్రజారోగ్య విభాగం 6, అకౌంట్స్ విభాగానికి సంబందించి 3 ఫిర్యాదులు అందాయన్నారు. పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి అందిన ఆర్జీలను విభాగాల వారిగా విబజించి, సంబంధిత విభాగాదిపతులకి పంపి సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు, ఎంహెచ్ఓ(ఇంచార్జి)లు రామారావు, సోమశేఖర్, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా నరసరావుపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా నేలపాటి శాంతకుమారి పదవీ బాధ్యతలు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 4**

పల్నాడు జిల్లా నరసరావుపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా నేలపాటి శాంతకుమారి సోమవారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె పశ్చిమగోదావరి జిల్లా తణుకు ఐసిడిఎస్ ప్రాజెక్టులో గ్రేడ్-1 సూపర్వైజర్గా సేవలందిస్తూ, పదోన్నతిపై నరసరావుపేట సిడిపిఓగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్నాయని తెలిపారు. తల్లిపాలు శిశు ఆరోగ్యానికి అత్యంత అవసరమైనవని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా తల్లులకు, గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. అలాగే, అంగన్వాడి కార్యకర్తలు, సహాయకురాళ్ళు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించాలని, తల్లిపాల ప్రాచుర్యానికి ఉపయుక్తమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. తల్లిపాలు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు మూలస్థంభంగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు.



# సూపర్ సిక్స్,మనల్ని గెలిపించిన హామీలు ఒక్కోటి అమలు చేస్తున్నారు -రాచకొండ లక్ష్మయ్య




**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 04**

గత ప్రభుత్వపు ఆర్థిక అరాచకం వలన 14 నెలల కాలం పట్టింది కానీ దాదాపు అన్ని గ్రౌండ్ అయ్యాయి.

**మొదటి హామీ 20 లక్షల ఉద్యోగాలు...:** మొదట సంవత్సరం లోనే 16 వేల పోస్టులతో మెగా డిఎస్సీ నిర్వహించడం గ్రూప్ 2 నిర్వహణ కానిస్టేబుల్ ఉద్యోగాల అడ్డంకులు తొలగింపు, ప్రైయివేట్ రంగంలో 6,5 లక్షలకు పైగా ఉద్యోగాల కల్పనతో మొదటి హామీ 100 శాతం స్ట్రైక్ రేట్ తో విజయవంతం గా కొనసాగుతుంది.

**తల్లికి వందనం...:** ఏదో ఒక బిడ్డని చదివించుకోండి అనే గత ప్రభుత్వపు విధానాన్ని ప్రక్కన పెట్టి ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందిని చదివించుకోండి అంటూ 67,27,164 మంది విద్యార్థుల చదువుకు హామీని ఇస్తూ 42,69,459 తల్లుల అకౌంట్స్ లోకి 10,090 కోట్లు జమ చేయడం జరిగింది రాష్టం లోని తల్లులందరికి సంతృప్తిని ఇచ్చిన స్కీమ్ ఇది

**అన్నదాత సుఖీభవ...:** రైతు వెన్నుదన్నుగా ఉండాలనే గొప్ప ఉద్దేశంతో సంవత్సరానికి రూ 20,000 రైతులకు అందించాలనే రూపోందించిన పథకం ఈ పథకాన్ని నిన్న రైతుల మధ్య గౌరవ పెద్దలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మొదలుపెట్టి 46,85 838 మంది రైతుల అకౌంట్లో కి మొదటి విడతగా ప్రతి రైతుకు రూ 7000 లెక్కన 3715 కోట్లని జమ చేసారు మిగిలిన రెండు విడతల్లో 13 వేలు కూడా జమ చేస్తారు

**ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు...:** దీపం 2 పథకం కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాన్ని గత సంవత్సరం దీపావళి రోజున గౌరవ పెద్దలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ స్కీమ్ ద్వారా లబ్ధి పొందుతున్నారు

**మహిళలకు ఉచిత ప్రయాణం...:** స్త్రీ శక్తి పేరుతో రాష్ట్రంలో ఉన్న సుమారు 2,5 కోట్ల మంది మహిళలకు ప్రయోజనం కలిగేలా రాష్ట్రం అంతటా ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఈ ఆగస్ట్ 15 న ప్రారంభించబోతుంది కూటమి ప్రభుత్వం ఈ స్కీమ్ కూడా మరో 12 రోజులలో అమల్లోకి రాబోతుంది.

**ప్రతి మహిళకు నెలకు 1500..:** ఆడబిడ్డ నిధి పథకం పేరుతో 18,59 సంవత్సరాల మహిళకు నెలకు 1500 ఇచ్చేలా ఈ పథకాన్ని రూపొందించారు గత ప్రభుత్వపు ఆర్థిక వినాశనం వలన ఈ పథకాన్ని ప్రారంభించడం కాస్త లేట్ కావచ్చు గానీ తప్పకుండా అమల్లోకి వచ్చి తీరుతుంది గౌరవ పెద్దలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మాట ఇచ్చారంటే చేస్తాడంతే ఇవే కాకుండా. సామాజిక పెన్షన్ల పెంపూ అన్నా క్యాంటీన్లు రన్ అవుతున్నాయి. ఉచిత ఇసుక అందుబాటులో తెచ్చారు. మత్స్యకారులకి 20,000 వేసాడు, చేనేత కి ఉచిత విద్యుత్ చెత్త నాల పన్ను రద్దు అర్చకులకు జీతాలు,,10,000 నుంచి 15,000 వేలకు పెంపు ఇమామ్ మౌజన్ లకు 15,000 ఇతర దేశాలలో చదువుకునే విద్యార్థులకు 15 లక్షల సాయం ఈ ఏడాది నుంచి హజ్ యాత్రికులకు ఒక లక్ష రూపాయల సబ్సిడీ రాసుకుంటూ పోతే చేసినవి మొత్తం 142 జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

# వైసీపీ రాక్షస పాలనకు ముగింపు

## - బీజేపీ సారథ్యం యాత్రలో ఎమ్మెల్యే చదలవాడ






**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 4**

నరసరావుపేట పట్టణంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ నేతృత్వంలో సోమవారం జరిగిన సారథ్యం యాత్ర కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద్ బాబు ముఖ్యంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ – గతంలో వైసీపీ రాక్షస పాలన నుండి ప్రజలు విముక్తి పొందారు అని అన్నారు. ఇది ప్రజల చైతన్యం విజయంఅని పేర్కొన్నారు. రాష్ట్రానికి విముక్తి లభించి సంవత్సరం పూర్తవుతున్న ఈ సమయంలో, అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా ముందుకు సాగుతోంది అని పేర్కొన్నారు. అలాగే దేశంలో మూడు గొప్ప నాయకుల్ని ప్రజలు గర్వంతో చూస్తున్నారని, వారు భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని తెలిపారు. ఈ ముగ్గురు నాయకుల నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సూపర్ సిక్స్ పథకాలు అమలవుతున్నాయనీ, ప్రతి ఒక్కరికి సంక్షేమం అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ తాను రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత సారథ్యం యాత్ర ప్రారంభించానని తెలిపారు. యాత్రలో భాగంగా పల్నాడు జిల్లాలో పర్యటిస్తూ కార్యకర్తలతో సమావేశాలు చాయ్ పే చర్చల ద్వారా ప్రజాభిప్రాయాలు తెలుసుకుంటాం అన్నారు. స్థానిక సమస్యలపై అవగాహన, మహానుభావుల స్మరణ వంటివి చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంలో పల్నాడు గర్వకారణమైన మహాకవి గుర్రం జాషువా ని స్మరించడం జరిగింది. యాత్ర ద్వారా కార్యకర్తల్లో ఉత్సాహం నింపడమే కాకుండా, ప్రజల నాడిని అర్థం చేసుకునే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు.

# పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు

## - కమిషనర్ పులి శ్రీనివాసులు




**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 04**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో జరిగే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతోపాటు నిర్దేశిత గడువు మేరకు పూర్తి చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం హౌసింగ్ బోర్డ్ కాలనీ, నల్లకుంట, ఎన్జీఓ కాలనీ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను, చుట్టగుంట జంక్షన్ వద్ద రోడ్, డ్రైన్ ఆక్రమణలను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజినీరింగ్ అధికారులు సమర్ధవంతంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి పని నిర్దేశిత గడువు మేరకు పూరి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఏఈల వారీగా రోడ్లపై ప్యాచ్ వర్క్ లను చేపట్టాలని, హౌసింగ్ బోర్డ్ కాలనీ మామిడి గార్డెన్స్ దగ్గర ఔట్ ఫాల్ డ్రైన్ పై నూతన కల్వర్ట్ నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిఈఈని ఆదేశించారు. ఏఈల పరిధిలో ప్రతి రోజు త్రాగునీటి సరఫరా జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా శ్యాంపిల్స్ తీసి ప్రత్యేకంగా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అనంతరం చుట్టగుంట సెంటర్ లో రోడ్, డ్రైన్ ఆక్రమణలు పరిశీలించి, 2 రోజుల్లో ఆక్రమణలు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఆక్రమణల వలన ట్రాఫిక్ సమస్యతో పాటు డ్రైన్లలో మురుగుపారుదలకు అడ్డుగా ఉంటుందన్నారు. ఆక్రమణలను ఎట్టి పరిస్తితుల్లో ఉపేక్షించ వద్దని, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశారు. పర్యటనలో డిఈఈ వెంకటరమణ, ఎస్ఎస్ రాజేష్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల నిరసన కార్యక్రమం




**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 04**

స్థానిక సిడిపిఓ కార్యాలయం వద్ద సిఐటియూ ఆధ్వర్యంలో సోమవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిరసన తెలిపారు. యాప్స్ బారం,ఆన్లైన్ వర్క్,ఎఫ్అర్ఎస్ చేయలేక అనారోగ్యాలు బారిన పడుతున్న అంగన్వాడీలు, పనిచేయని ఫోన్స్ తిరిగి ప్రాజెక్టు ఆఫీసులో ఇచ్చి ప్రాజెక్ట్ ఆఫీస్ సిఐటియు నాయకులు వసంతరావు ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద ఫోన్లో తిప్పి ఇచ్చివేస్తూ ఫోన్లతో నిరసన తెలిపినా అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీలకు అనేక రకాల యాప్స్ తీసుకొచ్చి పని భారం పెంచారు,ఇప్పుడు ఆగస్టు 1 తేదీ నుండి లబ్ధిదారులకు ఎఫ్ఆర్ఎస్ చేయాలని కొత్త నిబంధన వల్ల ఫోన్స్ పనిచేయక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు,యాప్లో పనిచేయకపోతే మెమోలు ఇస్తామని బెదిరిస్తున్నారు.దీనితోటి రాష్ట్రంలో చాలాచోట్ల పని ఒత్తిడి వల్ల అనారోగ్యాలుతో అంగన్వాడీలు హాస్పటల్లో చేరుతున్న పరిస్థితి,ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత యాప్ లు అని కలిపి ఒక యాప్ గా తీసుకొస్తామని హామీలుస్తూ,కొత్త ఫోన్లు ఇస్తామని ప్రతినెలా చెప్తూ వచ్చారు,గత్యంతర లేని పరిస్థితుల్లో పనిచేయని ఫోన్లను తిరిగి ప్రాజెక్ట్ ఆఫీసుల్లో అందజేస్తున్నాము, ప్రభుత్వం వెంటనే 5 జీ తో కూడిన నూతన ఫోన్లు ఇవ్వాలని, ఆన్లైన్ పని బారాని తగ్గించాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా గ్రాడ్యుటి లో ఉన్న లోపాలు సవరించాలని,వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీలో భాగంగా వెంటనే వేతనాలు పెంచి అమలుచేయాలని లేని నేపథ్యంలో గతంలో నిర్వహించిన 42 రోజుల చారిత్రాత్మక సమ్మెలాగా మరో పోరాటానికి అంగన్వాడీల సిద్ధమవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలిజిబెత్ రేఖ బ్యూలా బుల్లమ్మాయి ప్రమీల పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో నాన్ స్టాప్ వర్షం.. రిచ్ ఏరియాలో రచ్చ లేపిన వాన.. ఎక్కడెక్కడ ఎంత కురిసిందంటే..



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం (ఆగస్టు 04) మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. కంటిన్యూగా జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 %ుఎ% వర్షపాతం నమోదైనట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 %ుఎ% వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీమీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీమీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 cm వర్షం కురిసినట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు.

## హైదరాబాదే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న వానలు.. ఈ జిల్లాలకు భారీ వర్ష సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:** పది పదిహేను రోజులు వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులతో తీపి కబురు చెప్పింది. సోమవారం (ఆగస్టు 04) తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త రిలీఫ్ అని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు.మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది.

## పంజాగుట్ట నిమ్స్ దగ్గర భారీ వర్షానికి విరిగి పడిన చెట్టు.. కారు జస్ట్ మిస్.. బైక్ తుక్కతుక్కు..



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో వర్షం భయంకరంగా కురుస్తోంది. సోమవారం (ఆగస్టు 04) మధ్యాహ్నం మూడున్నర ప్రాంతంలో మొదలైన వాన.. సాయంత్రం అయినా కూడా వదలకుండా దంచికొడుతూనే ఉంది. వాన బీభత్సానికి రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. కొన్ని ఏరియాల్లో మనిషిలోతు నీళ్లు నిలిచిపోవడంతో వాహనాలు మునిగిపోయాయి. అమీర్ పేట్, మైత్రీవనం ఏరియాల్లో బస్టాప్ లోని కుర్చీలు కూడా మునిగిపోయేలా నీళ్లు నిలిచిపోయాయి. దీంతో భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది.భారీ వర్షానికి పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రి వెనుకవైపు పెద్ద చెట్టు విరిగిపడింది. పంజాగుట్ట-బంజారాహిల్స్ రూట్ లో నిమ్స్ వెను చెట్టు విరిగిపడటంతో ట్రాఫిక్ జాం అయ్యింది. చెట్టు విరిగి బైక్ మీద పడటంతో తుక్కుతుక్కు అయిపోయింది. బైక్ ఇకనుంచి ఉపయోగించలేని విధంగా మారిపోయింది. మరోవైపు వానకు మెల్లగా వెళ్తున్న కారు జస్ట్ మిస్సయ్యింది. కారు ముందలిభాగం బ్యానెట్ పై చెట్టు పడటంతో డ్రైవర్ సేఫ్ అయ్యాడు. కారు ముందుభాగం కాస్త డ్యామేజ్ అయ్యింది. పెద్ద ప్రమాదం తప్పడంతో మెల్లగా కారును వెనకకు తీసి ఊపిరి పీల్చుకున్నారు. నాంపల్లి స్టేషన్ రోడ్ లోని కామత్ హోటల్ లోకి భారీగా వర్షపు నీరు చేరుకుంది. హోటల్ లో లంచ్ చేయడానికి వచ్చిన కస్టమర్లు ఇరుక్కుపోయారు. మరోవైపు కూకట్ పల్లి అల్విన్ కాలనీలో రోడ్లు నదుల్లా ప్రవహిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేశాయి. వరదకు రెండు బైకులు కొట్టుకొచ్చాయంటే ఎంత వరద వచ్చిందో అర్థం చేసుకోవచ్చు.

# కొరియన్ నటుడు సాంగ్ యంగ్ క్యూ హఠాన్మరణం.. మృతిపై అనుమానాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** కొరియన్ సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు సాంగ్ యంగ్ క్యూ ( 55) ( %ూశీఅస్త్ర శీబఅస్త్ర-ఎఎబ%) కన్నుమూశారు. వారం రోజుల క్రితం ఆయన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో చిక్కుకోవడం, దాని వల్ల తీవ్రమైన విమర్శలు ఎదుర్కొవడం జరిగింది. ఇప్పుడు ఆయన హఠాన్మరణం సినీ పరిశ్రమను , అభిమానులను దిగ్భ్రాంతికి గురి చేసింది. గేంగ్గి ప్రావిన్స్ లోని యాంగిన్ పట్టణంలో ఉన్న తన టౌన్ హౌస్ సమీపంలో పార్క్ చేసిన వాహనంలో సాంగ్ యంగ్ క్యూ అపస్మారక స్థితిలో కనిపించారని పోలీసులు తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. అయితే ఆయన మరణానికి గల కారణాలపై ఇంకా స్పష్టత రాలేదు. సాంగ్ యంగ్ క్యూ మరణంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గత నెలలో సాంగ్ యంగ్ క్యూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో చిక్కుకున్నారు. ఆయన బ్లడ్ లో ఆల్కాహాల్ స్థాయి కూడా ఎక్కువగా ఉన్నట్లు తేలడంతో డ్రైవింగ్ లైసెన్స్ కూడా ప్రభుత్వం రద్దు చేసింది. అంతే కాకుండా ఆయన నటిస్తున్న 'షేక్స్ పియర్ ఇన్ లవ్' అనే నాటకం నుంచి కూడా తొలగించారు. ఈ ఘటన సాంగ్ దశాబ్దాల ఆయన కెరీర్‌కు పెద్ద మచ్చగా మారింది. ఈ వివాదంతో సాంగ్ జీవితం ఒక్కసారిగా తల్లకిందులైంది. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని ఆయన సన్నిహితులు తెలిపారు. మీడియా, ప్రజల నుంచి వచ్చిన విమర్శలకు ఎంతో బాధపడ్డారని చెప్పారు. సాంగ్ యంగ్ క్యూ 1994లో తన నటనా జీవితాన్ని ప్రారంభించారు. ఎన్నో సినిమాలు, టీవీ డ్రామాలు, నాటకాల్లో నటించి మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఈ విషద సమయంలో ఆయన అభిమానులు, సినీ నటీనటులు తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు. అయితే ఆయన మరణంపై అభిమానులు పలు అనుమాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో సాంగ్ మరణానికి అసలు కారణం తేలనుంది.

# సోనియాగాంధీ విషయంలో అదే జరిగింది.. డీకే సంచలన వ్యాఖ్యలు..



**హైదరాబాద్ పెన్ పవర్:** కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గురించి పరిచయం అవసరం లేదు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఆయన చేసిన కృషి, చూపిన తెగువ మామూలుది కాదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఎదురొడ్డి రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తెచ్చారు. కేవలం ఆయన విసిరిన పాచికల వల్లే నేడు కర్ణాటక కాంగ్రెస్ హస్తంలో ఉందన్న వాదనలు ఇప్పటికీ వినిపిస్తున్నాయి. సాధారణ కార్యకర్త నుంచి మొదలైన డీకే జీవితం అంచెలంచెలుగా ఎదిగింది. పార్టీ ముఖ్య నాయకుల సమావేశాలు ఏర్పాటు చేయడం. వాటిని నిర్వహించడం లాంటివి చేస్తూ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ చూపులో పడ్డారు డీకే శివకుమార్. కన్నడనాట సిద్ధరామయ్యకు మంచి గుర్తింపు ఉంది. ఆయన చాలా సార్లు ముఖ్యమంత్రి పదవిలో కొనసాగారు. చివరి సారి సైతం 2023లో కాంగ్రెస్ గెలిచింది. ఈ గెలుపు నేపథ్యంలో పార్టీ ఎవరికి సీఎం పదవి ఇస్తుందోనని అంతా ఆశగా ఎదురు చూశారు. ఆ సమయంలోనే డీకే శివకుమార్ పేరు బాగా వినిపించింది.

**పార్టీని పదవిలోకి తెచ్చింది అతనే..!**

చివరిసారి శాసన సభ ఎన్నికల్లో అధిక సీట్లు సాధించిన కాంగ్రెస్ సిద్ధరామయ్యను సీఎం చేసింది. డీకే శివకుమార్ కు డిప్యూటీ సీఎం ఇచ్చింది. అప్పటి నుంచి చాలా సందర్భాల్లో డీకే సీఎం కాబోతున్నారంటూ పుకార్లు రావడం ప్రారంభమైంది. సిద్ధ రామయ్య, పార్టీ పెద్దలు సైతం ఇది కేవలం పుకార్లు మాత్రమేనని తానే సీఎం అంటూ చెప్పుకస్తున్నారు. అయితే.. కొన్నాళ్లు సీఎం సిద్ధరామయ్య, ఆ తర్వాత డీకే అన్నట్లుగా పార్టీలో అంతర్గతంగా ప్రచారం జరుగుతూనే ఉంది. ఎప్పుడు ఈ చర్చ వచ్చినా పార్టీ తొక్కిపెడుతూ వచ్చింది. ఇటీవల మళ్లీ ఇదే ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు డీకేను సీఎం మార్పు విషయంలో స్పందించాలంటూ కోరారు. దీనికి ఆయన స్పందించారు.

**డీకే వ్యంగ్యస్త్రాలు..**

పదవి అనుభవించిన వారికంటే త్యాగం చేసిన వారికే ఎక్కువ గౌరవం ఉంటుందని ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలు సిద్ధ రామయ్యను ఉద్దేశిస్తూ అన్నట్లు చర్చ జరుగుతోంది. ఇది చెప్పిన ఆయన సోనియా గాంధీ త్యాగం గురించి మాట్లాడారు. 2004లో సోనియా గాంధీ అతిపెద్ద త్యాగం చేసిందని, తనకు అధికారం ముఖ్యం కాదని ప్రధాని పదవిని సైతం వదులుకుందని చెప్పుకచ్చారు. కానీ ఇప్పటికీ చిన్న చిన్న పదవులను కూడా వదులుకునేందుకు కొందరు ఇష్టపడడం లేదని.. కనీసం అధికారంను పంచుకునేందుకు సైతం ఇష్టపడడం లేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు నేరుగా సిద్ధ రామయ్యను ఉద్దేశించనవేనని కర్ణాటకకు మొత్తం అవగతమే.

**డీకే వ్యాఖ్యలతో కన్నడనాట జోరుగా చర్చ..**

డీకే శివకుమార్ నర్మగర్భంగా మాట్లాడడం కన్నడనాట చర్చకు దారి తీసింది. సీఎం పదవి గురించే డీకే మాట్లాడారని తెలుస్తోంది. పదవి పంపకం గురించి మొదలే పార్టీలో చర్చ జరిగిందా..? సిద్ధ రామయ్య పదవిని వదులుకునేందుకు ఎందుకు ఇష్టపడడం లేదు.. దాదాపు రెండేళ్లు పూర్తయిన తర్వాత ఈ టాపిక్ రావడంపై కొంత చర్చ నడుస్తోంది.

# కేటీఆర్ కు కవిత రాఖీ కడుతుందా?



**హైదరాబాద్ పెన్ పవర్:** రాఖీ పండుగ సమీపిస్తున్న వేళ.. కల్వకుంట్ల కవిత, కేటీఆర్ మధ్య బంధం మరోసారి రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో కవిత మాట్లాడుతూ.. "రాజకీయాలు వేరు, బంధాలు వేరు. ఈ ఏడాది అన్నయ్య కేటీఆర్‌కు రాఖీ కట్టుతాను" అని స్పష్టం చేశారు. అయితే ఆ ఇంటర్వ్యూలో ఆమె చెప్పిన కొన్ని విషయాలు, ఆ తర్వాత చేసిన వ్యాఖ్యలు చూస్తే ఆమె మనసులో మాత్రం అసంతృప్తి ఉన్నట్టుగా కనిపిస్తోంది. గతేడాది ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైలులో ఉండటం వల్ల కవిత తన అన్నయ్యకు రాఖీ కట్టలేకపోయారు. ఇప్పుడు ఆమె బయటకు వచ్చి రాజకీయంగా చురుగ్గా ఉన్నప్పటికీ, పార్టీలో ఆమె పరిస్థితి మాత్రం ప్రశ్నార్థకంగా మారింది.

**పార్టీలో మౌనంపై అసంతృప్తి**

ఇంటర్వ్యూ తర్వాత రోజునే కవిత తన అన్న కేటీఆర్‌ను ఉద్దేశించి పరోక్షంగా మాట్లాడినట్టుగా కనిపించింది. "తీన్మార్ మల్లన్న చేసిన వ్యక్తిగత వ్యాఖ్యల్ని ప్రజలు తీవ్రంగా ఖండించారు. కానీ మా పార్టీ నాయకులు మాత్రం మౌనంగా ఉన్నారు" అని మీడియా ముందు వ్యాఖ్యానించారు. అంతేకాకుండా పార్టీలోని సీనియర్ నేతలే తనపై కుట్రలు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. దీంతో బీఆర్ఎస్ లోపలి విభేదాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యాఖ్యలు కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావుల వైపు ఆమె అనుమానాలు ఉన్నట్టుగా రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. రాఖీ వేడుకకు ముందు ఆమె ఇలా పరోక్షంగా విభేదాలను ప్రస్తావించడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చుతోంది.

**జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు, కవిత కౌంటర్**

ఇదే సమయంలో బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి కవితను ఉద్దేశించి చేసిన ఘాటు వ్యాఖ్యలు పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయి. "కవిత మేము పట్టించుకోవాల్సినంత నాయకురాలు కాదు. కేసీఆర్ వల్లే ఆమెకు ఎమ్మెల్సీ పదవి దక్కింది. ఆమె స్థానిక ఎన్నికల్లో కూడా గెలిచే స్థాయి లేదు" అని ఆయన అన్నారు. దీనిపై కవిత తీవ్రంగా స్పందిస్తూ జగదీశ్ రెడ్డిని 'లిల్లిపుట్ లీడర్' అంటూ విమర్శించారు. నల్గొండ జిల్లాలో పార్టీ ఘోర పరాజయానికి ఆయనే కారణమని కూడా ఆరోపించారు. కవిత అభిప్రాయం ప్రకారం జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు కేటీఆర్ అనుమతితోనో లేదా ఆయన మెప్పు పొందేందుకో చేస్తున్నట్టుగా ఆమె అనుమానిస్తున్నారు. ఈ రెండింటిలో ఏది నిజమైనా సరే.. అన్న-చెల్లెళ్ల మధ్య అంతర్గత విభేదాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది రాఖీ పండగ రోజున కవిత నిజంగా కేటీఆర్‌కు రాఖీ కడతారా, లేదా ఈ రాజకీయ విభేదాల వల్ల వారి బంధం మరింత దూరం అవుతుందా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే ఆ రోజు వరకు వేచి చూడాల్సిందే.

# బుమ్రా ఆల్ టైమ్ రికార్డ్ సమం: ఇంగ్లాండ్ గడ్డపై చరిత్ర సృష్టించిన మహ్మద్ సిరాజ్





**హైదరాబాద్ పెన్ పవర్:** బ్రిటన్: ది ఓవల్ స్టేడియం వేదికగా జరిగిన ఐదో టెస్టులో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన భారత పేసర్ మహ్మద్ సిరాజ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇంగ్లాండ్‌లో జరిగిన ఒక టెస్ట్ సిరీస్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు (23) తీసిన బౌలర్?గా రేర్ ఫీట్ నెలకొల్పాడు. ఇప్పటి వరకు ఈ రికార్డ్ టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా పేరిట ఉండేది. ఇంగ్లాండ్?పై ఒక టెస్ట్ సిరీస్?లో 23 వికెట్లు తీసి ఈ జాబితాలో టాప్?లో ఉన్నాడు బుమ్రా. తాజాగా జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో సిరాజ్ బుమ్రా రికార్డును సమం చేశాడు సిరాజ్. ఈ సిరీస్?లో 23 వికెట్లు పడగొట్టిన మియాబాయ్.. బుమ్రాతో కలిసి సంయుక్తంగా టాప్ ప్లేసులో కొనసాగుతున్నాడు. ఓవల్ టెస్టులో ఐదు వికెట్లతో చెలరేగిన సిరాజ్ మరో ఘనత కూడా సాధించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో ఫైవ్ వికెట్ హాల్ సాధించడం హైదరాబాదీ పేసర్‌కు ఇది ఐదోసారి. తద్వారా టీమిండియా ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ రికార్డును సమం చేశాడు సిరాజ్. అక్షర్ పటేల్ కూడా డబ్ల్యూటీసీలో ఐదు సార్లు ఐదు వికెట్లు సాధించాడు. ఓవరాల్‌గా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భారత తరుపున అత్యధిక సార్లు ఫైవ్ వికెట్ హాల్ సాధించిన బౌలర్ల జాబితాలో జస్ప్రీత్ బుమ్రా (12) అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత అశ్విన్ (11), రవీంద్ర జడేజా (6) జడేజా ఉన్నారు. ఇక ఓవల్ టెస్ట్ మ్యాచ్ విషయానికి వస్తే టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌటైంది. కరుణ్ నాయర్ 57 పరుగులు చేసి టాప్ స్కోరర్?గా నిలిస్తే.. ఇంగ్లాండ్ పేసర్ అట్కిన్సన్ 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ 247 పరుగులకే పరిమితమైంది. సిరాజ్, ప్రసిద్ కృష్ణ తలో నాలుగు వికెట్లు పడగొట్టారు. దీంతో ఇంగ్లాండ్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 23 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. రెండో ఇన్నింగ్స్‌లో జైశ్వాల్ (118) సెంచరీతో కదం తొక్కడంతో ఇండియా 396 భారీ స్కోర్ చేసింది. టంగ్ ఐదు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. 374 పరుగుల ఛేజింగ్?లో ఇంగ్లాండ్ 367 పరుగులకు ఆలౌటై 6 రన్స్ తేడాతో ఓటమి పాలైంది. తద్వారా ఐదు మ్యాచుల సిరీస్ 2%-%2తో సమం అయ్యింది.

ఇంగ్లాండ్‌లో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు

23 - జస్ప్రీత్ బుమ్రా (2021-22, 9 ఇన్నింగ్స్)
23 - మహమ్మద్ సిరాజ్ (2025, 9 ఇన్నింగ్స్)
19 - భువనేశ్వర్ కుమార్ (2014, 7 ఇన్నింగ్స్)
18 - జహీర్ ఖాన్ (2007, 6 ఇన్నింగ్స్)
18 - ఇషాంత్ శర్మ (2018, 9 ఇన్నింగ్స్)
18 - మహమ్మద్ సిరాజ్ (2021-22, 9 ఇన్నింగ్స్)

# ఇంగ్లాండ్ కిందకి.. ఇండియా పైకి: WTC లేటెస్ట్ పాయింట్స్ టేబుల్ ఇదే!





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో ఓవల్ టెస్టులో విజయంతో టీమిండియా ఆండర్సన్- టెండూల్కర్ ట్రోఫీని 2-2 తో సమం చేసింది. అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఓవల్ టెస్ట్ లో 6 పరుగుల తేడాతో భారత జట్టు థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. చివరి రోజు విజయానికి నాలుగు వికెట్లు అవసరం కాగా.. సిరాజ్ అద్భుత బౌలింగ్ తో టీమిండియా గెలిచింది. తొలి టెస్టు.. మూడో టెస్ట్ లో ఇంగ్లాండ్ విజయం సాధించగా.. రెండో టెస్ట్, ఐదో టెస్టులో భారత్ గెలిచింది. నాలుగో టెస్ట్ డ్రా గా ముగిసింది. ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ముగియడంతో ఇప్పుడు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ పాయింట్స్ టేబుల్ ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం..

ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను సమం చేసిన టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ లో మూడో స్థానానికి దూసుకెళ్లింది. ఐదు మ్యాచ్‌లలో రెండు విజయాలతో 28 పాయింట్లతో 46.66 శాతాన్ని సాధించింది. మరోవైపు ఇంగ్లాండ్ 26 పాయింట్లతో 43.33 శాతంతో నాలుగో స్థానానికి పడిపోయింది. ఇండియాతో లార్డ్స్ వేదికగా ముగిసిన మూడో టెస్టులో స్లో ఓవర్ రేట్ కారణంగా ఇంగ్లాండ్ కు 2025-27 స్టాండింగ్స్‌లో రెండు ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లను ఇంగ్లాండ్ కోల్పోయింది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ రూల్స్ లో భాగంగా ఆర్టికల్ 16.11.2 ప్రకారం ఒక జట్టుకు ప్రతి తక్కువ ఓవర్‌కు ఒక పాయింట్ జరిమానా విధించబడుతుంది. ఇంగ్లాండ్ రెండు ఓవర్లు ఆలస్యం వేసిన కారణంగా రెండు పాయింట్లలో కొత్త విధించారు. వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా గత నెలలో మూడు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 3-0 తేడాతో విజయం సాధించిన తర్వాత అగ్రస్థానంలో కొనసాగుతుంది. శ్రీలంక (66.66) రెండో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్, వెస్టిండీస్ వరుసగా ఐదు, ఆరో స్థానాల్లో నిలిచాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో న్యూజిలాండ్, పాకిస్తాన్, సౌతాఫ్రికా ఇంకా ఎలాంటి మ్యాచ్‌లు ఆడలేదు. భారత్ తమ తర్వాత టెస్ట్ మ్యాచ్ ను అక్టోబర్ 2 నుంచి వెస్టిండీస్ పై ఆడనుంది.

# అతడొక నిజమైన యోధుడు.. టీమిండియా పేసర్‌పై రూట్ ప్రశంసలు






**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియాలో ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ జట్టు కోసం ఎంతలా పరితపిస్తాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎప్పుడు బౌలింగ్ ఇచ్చినా అలసిపోకుండా వేస్తాడు. రెస్ట్ లేకుండా మ్యాచ్ లు ఆడేందుకు సిద్ధంగా ఉంటాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియాతో బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో అన్ని మ్యాచ్ లు ఆడిన సిరాజ్.. ఆ తర్వాత మొత్తం ఐపీఎల్ ఆడాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే ప్రస్తుతం ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఐదు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో తన బెస్ట్ ఇస్తున్నాడు. సిరాజ్ పట్టుదలను ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ జో రూట్ ప్రశంసించాడు. ఈ టీమిండియా పేసర్ పై పొగడ్తల వర్షం కురిపించాడు. ఇండియా, ఇంగ్లాండ్ ఐదో టెస్ట్ నాలుగో రోజు ఆట ముగిసిన తర్వాత సిరాజ్ గురించి రూట్ మాట్లాడాడు. " సిరాజ్ ఒక నిజమైన యోధుడు. ప్రతి జట్టు అలాంటి ప్లేయర్ ఉండాలని కోరుకుంటుంది. జట్టు కోసం తన 100 శాతం ఇస్తాడు. అతనికి తగిన గుర్తింపు ఇవ్వాలి. గొప్ప వ్యక్తిత్వం కలవాడు". అని సిరాజ్ పై రూట్ ప్రశంసలు వర్షం కురిపించాడు. ఓవల్ వేదికగా జరుగుతున్న ఐదో టెస్ట్ విషయానికి వస్తే తొలి ఇన్నింగ్స్ లో సిరాజ్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. దీంతో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 247 పరుగులకే ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్ లోనూ అద్భుతంగా బౌలింగ్ చేసిన సిరాజ్ 26 ఓవర్ల పాటు బౌలింగ్ చేసి రెండు వికెట్లు పడగొట్టాడు.ఓవల్ వేదికగా ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఐదో టెస్టులో టీమిండియా అదిరిపోయే కంబ్యాక్ ఇచ్చింది. రూట్ (105), బ్రూక్ (111) సెంచరీలతో మ్యాచ్ మీద ఆశలు వదిలేసుకున్న మన జట్టు అదిరిపోయే ఆట ఆడింది. టీ విరామానికి ముందు బ్రూక్ ను ఔట్ చేసిన టీమిండియా ఆ తర్వాత చివరి సెషన్ లో బెతేల్ (5)తో పాటు సెంచరీ హీరో రూట్ (105)ను ఔట్ చేసి మ్యాచ్ లోకి వచ్చింది. ప్రస్తుతం ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో 6 వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. క్రీజ్ లో ఓవర్ టన్ (0), జెమీ స్మిత్ (2) ఉన్నారు. ఇంగ్లాండ్ గెలవాలంటే మరో 35 పరుగులు చేయాలి.

# ఏంది సామి అరాచకం.. ఒక్క పాటతో ఈ రేంజ్ హైపా

ఏ సినిమాకైనా టీజర్, ట్రైలర్ తో హైప్ క్రియేట్ అవుతుంది. కానీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాత్రం అందుకు పూర్తిగా భిన్నం. ఆయన లీడ్ రోల్ లో డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తున్న ఓజీ సినిమాకు వేరే లెవెల్ లో హైప్ క్రియేటైంది. అదంతా టీజర్ తోనో, ట్రైలర్ తోనో కాదు.. కేవలం ఒక్క పాటతోనే. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి శనివారం ఓ పాట రిలీజైంది. ఇది సినిమాపై అంచనాలు అమాంతం పెంచేసింది. అలా తొలి పాటతో ఓజీ ప్రమోషన్లు షురూ అయ్యాయనే చెప్పుకోవాలి.అయితే ఆ పాట రిలీజ్ విషయంలో మేకర్స్ తొలి నుంచీ ఓ పక్కా ప్లాన్ ప్రకారం ముందుకెళ్లారు.



శనివారం ఈ పాట రిలీజ్ చేస్తున్నామని చెప్పి.. మ్యూజిక్ డైరెక్టర్ థమన్ కొంతమేర సోషల్ మీడియాలో ప్రమోషన్స్ చేశారు. డైరెక్టర్ తో పాట లీక్ అయ్యిందని చేసిన ఫ్రాంక్ కాల్ ఇందులోని భాగమే. అలా పవర్ స్టార్ ఫ్యాన్స్ మూడ్ ను హరిహర వీరమల్లు రిజల్ట్ నుంచి బయట పడేశారు. ఈ విధంగా పాటపై ఫుల్ బజ్ క్రియేట్ చేశారు.మొదట్నుంచీ అంచనాలు ఉన్నట్లే థమన్ ఈ పాటను గ్రాండ్ గా డిజైన్ చేశారు. మ్యూజిక్, పాట లిరిక్స్, బీజీఎమ్ తో ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించారు. ఒక్క పాటతో సోషల్ మీడియాను షేక్ చేశారు. థమన్ అందించిన మ్యూజిక్ వేరే లెవెల్ ఉందంటూ ఫ్యాన్స్ సైతం ఫుల్ సాటిఫై అయ్యారు. ఇక ఈ పాటకు థియేటర్లు బద్దలవడమే ఆలస్యం అంటూ కామెంట్లు చేస్తున్నారు.ఈ పాటతో ఓజీ పై హై లెవెల్ బజ్ క్రియేట్ అయ్యింది. సోషల్ మీడియాలో పవన్ స్టార్ ఫ్యాన్స్ హంగామా వేరే లెవెల్ లో ఇంది. 24 గంటల్లోనే ఈ పాటకు 6.5 మిలియన్ వ్యూస్ వచ్చాయి. దీంతో ఇది టాప్ ట్రెండిగ్ లో కొనసాగుతోంది. మరోవైపు సూపర్ స్టార్ రజనీకాంత్ కూలీ సినిమా ట్రైలర్ కూడా నిన్నే రిలీజ్ అయ్యింది.ఆ ట్రైలర్ కు ధీటుగా ఈ ఓజీ పాట ట్రెండింగ్ లో ఉంది. ఇది చూసిన నెటిజన్లు ఏంది ఒక్క పాటతో ఇంత హైప వస్తుందా అని షాక్ అవుతున్నారు. ఇక ఈ పాట థియేటర్లలో రచ్చ రచ్చ చేస్తుందని ఇప్పటికే ఫ్యాన్స అంచనాలు పెంచుకుంటున్నారు. కాగా, సుజిత్ తెరకెక్కించిన ఈ సినిమా సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. ఇందులో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తుంది. థమన్ సంగీతం అందిస్తుండగా.. డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు.







On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com